




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం 24, సెప్టెంబర్ 2025


# మురికికూపంగా మణుగూరు మున్సిపాలిటీ

- కంపుకొడుతున్న ప్రధాన రహదారి పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యం
- పదిరోజులైన వీధుల్లోనే చెత్త పట్టించుకోని అధికారులు

2 లో..

**మణుగూరు ఆర్.సి,సూర్య (మేజర్ న్యూస్)-** మణుగూరు మున్సిపాలిటీ మురికికూపంగా మారుతోంది. ఎక్కడి చెత్త అక్కడే ఉంటోంది. పారిశుద్యం పై పర్యవేక్షణ చేయాల్సిన సిబ్బంది నిద్ర నటిస్తున్నారు. ఏదో తూతూ మంత్రంగా చెత్తను ఏరుతున్నారు. తెల్లవారకముందే శుభ్రం చేయాల్సిన ప్రధాన రహదారులు మధ్యాహ్నం ఐనా శుభ్రం కావడం లేదు.ఇక అంతర్గత వీధుల గురించి ఏమీ చెప్పలేము.కనీసం ఒక్కో వీధికి పది రోజుల వరకు కూడా కన్నెత్తి చూడడం లేదు.మున్సిపాలిటీ లోని కొన్ని సిసి రోడ్లు మొక్కలతో పూర్తిగా మూసుకుపోయే దశలో ఉన్న పారిశుద్ధ్య జవాన్లకు అవి కనిపించడం లేదు...





# గణేష్ టెంపుల్ ఏరియాలో హత్య

- ఒక్కసారిగా ఉలిక్కిపడ్డ జనం


2 లో..


**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-** కొత్తగూడెం గణేష్ టెంపుల్ ఏరియాలో సోమవారం రాత్రి చోటుచేసుకున్న హత్య ఘటన స్థానికంగా తీవ్ర కలకలాన్ని రేపింది. సింగరేణి రిటైర్డ్ కార్మికుడు రామ్మోహన్ రావు (65) దారుణ హత్యకు గురయ్యాడు. మృతుడు గతంలో చుంచుపల్లి మండలం గౌతంపూర్ గ్రామానికి చెందిన వాడు కాగా, ఇటీవల గణేష్ టెంపుల్ ఏరియాలో ఇల్లు కొనుక్కొని స్థానికంగా నివాసం ఉంటున్నాడు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

- మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించాలి
- డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా అవసరమైన చికిత్స అందించాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య(మేజర్న్యూస్)-** మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం, శాఖల వారీగా చేపట్టాల్సిన మిగతా 2 లో....



# ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ..

2 లో..




- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- కలెక్టరేట్ లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దంపతులు



# నకిలీ విత్తనాల ప్రయోగశాలగా "ముద్దునూరు"



- చోద్యం చూస్తున్న అధికారులు
- సైలెంట్ గా సెటిల్మెంట్ చేసుకుంటున్న వర్తకులు

2 లో..

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-** గత సంవత్సర కాలం నుంచి నకిలీ విత్తనాల ప్రయోగశాలగా ముద్దునూరు గ్రామం వార్తలలో నిలుస్తున్న సంబంధించిన అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారే తప్ప కనీస విచారణ చర్యలు కూడా చేపట్టలేదని రైతులంటున్నారు. సుమారు 628పైగా ఇండ్లు,2500 మంది పైగా జనాభా, 1851మందికి ఓటు బ్యాంకు ఉన్న ముద్దునూరు గ్రామపంచాయతీలో ఉన్న రైతాంగం కొంతమంది స్వార్థపరుల ధన దాహానికి అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా ఆ పంచాయతీ పరిధిలోని వ్యవసాయ భూములను కొంతమంది

# మురికికూపంగా...మణుగూరుమున్సిపాలిటీ



మా వీధిలో చెత్త పేరుకుపోతోంది. మురికి కాలువలు కంపు కొడుతున్నాయి అని మొర పెట్టుకున్నా మణుగూరు మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదు. ప్రతీసారి చెత్త పేరుకుపోయినప్పుడల్లా వివరించి చెప్పాలా వచ్చి మా వీధిని శుభ్రం చేయమని.. ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరి ఇంటి పన్నుల సమయంలో మాత్రం ఎవరు చెప్పకుండానే వచ్చి పన్నులు గురించి పదే పదే అడుగుతుంటారని జనం వాపోతున్నారు. మణుగూరు ప్రధాన రహదారిని తెల్లవారకము%శీ%దే శుభ్రం చేయాలి కానీ మధ్యాహ్నం వరకు కూడా ప్రధాన దారి శుభ్రం కావడంలేదు.డ్రైవర్లతో సహా మొత్తం 53 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఉన్న మణుగూరు మున్సిపాలిటీలో ఉన్న 20 వార్డులను శుభ్రం చేయలేక పోవడంలో ఎక్కడ వైఫల్యం ఉందో మున్సిపాలిటీ అధికారులకే తెలియాలి.

**-కంపు కొడుతున్న ప్రధాన రహదారి**

మణుగూరు మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం విషయంలో శానిటేషన్ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారు.మణుగూరు నుండి ఏటూరునాగారం వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా కంపుకొడుతోంది.చెత్తను ప్రధాన రహదారి ప్రక్కనే వేయడం వల్ల పందులు, కుక్కల సంచారం ఎక్కువగా ఉంది. మున్సిపాలిటీలోని చెత్తను వేసేందుకు అన్నారంలో డంప్ యార్డును కూడా నిర్మించారు.కానీ ఊరి చెత్తంతా ఊరి చివరలోనే డంపింగ్ చేయడం వల్ల దుర్గంధం వెదజల్లుతోంది.డంపింగ్ యార్డులో చెత్తను వేసేందుకు అన్నారం డంపు యార్డుకు వెళ్లేందుకు సరైన రోడ్డు లేదని మున్సిపాలిటీ అధికారులు చెబుతున్నప్పటికీ కొత్తగా నిర్మించిన డంపు యార్డు కాదు.డంపు యార్డు నిర్మించినప్పుడే ఎందుకు రోడ్డు ఏర్పాటు చేసుకోలేదనేది మిలియన్ డాలర్ల ప్రశ్న.

**-అంతర్గత వీధుల పరిస్థితి మరీ దారుణం**

ప్రధాన రహదారికి ఇరువైపులా ఉన్న చెత్తను ఏదో సమయంలో శుభ్రం చేస్తున్నప్పటికీ అంతర్గత రహదారుల పరిస్థితి మాత్రం దారుణం.కనీసం నెలలో రెండు,మూడు సార్లు కూడా చెత్తకోసం రాని వీధులు చాలా ఉన్నాయి.ఒక్కో వీధికి మూడు రోజులకు ఒకసారి వచ్చినప్పటికీ ఎక్కడా చెత్త కనిపించదు. సుందరయ్య నగర్ లోని కొన్ని సిమెంటు రోడ్లకు ఇరువైపులా పిచ్చి మొక్కలు చెట్లుగా మారి రహదారిని మూసేస్తున్నా మున్సిపాలిటీ సిబ్బంది నిద్ర నటిస్తున్నారు.

**-అందరూ సమన్వయంతో పని చేస్తే మున్సిపాలిటీ క్లీన్ గా ఉంటుంది**

**-టి.ప్రసాద రావు, మున్సిపల్ కమిషనర్**



మణుగూరు మున్సిపాలిటీలో అందరూ సమన్వయంతో పనిచేస్తే మణుగూరు క్లీన్ గా ఉంటుంది. శానిటేషన్ అధికారులు ముందస్తుగా వీధులను పరిశీలించి ఎక్కడైతే ఎక్కువగా చెత్త పేరుకుపోతుందో ఆయా ప్రాంతాలను గుర్తించి పనులు చేయించుకుంటూ పోవాలి.ఇదే పద్ధతిలో ముందుకు వెళ్తే మున్సిపాలిటీలో చెత్తను క్లీన్ చేయవచ్చు.

# ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ...



**ఖమ్మం, సూర్య (మేజర్‌న్యూస్)-** తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే బతుకమ్మ, ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.మూడవ రోజు మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ లో వైద్య శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి పాల్గొన్నారు.బతుకమ్మ వేడుకలలో కలెక్టర్ సతీమణితో కలిసి ప్రత్యేకంగా పూజలు చేశారు. ఈ వేడుకలలో కలెక్టరేట్లోని వివిధ శాఖలలో ఉన్న మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ, బతుకమ్మ ఉయ్యాలో... బంగారు బతుకమ్మ ఉయ్యాలో.... అంటూ ఆట, పాటలతో సందడి చేసిన మహిళలు, ఉద్యోగులతో కలిసి జిల్లా కలెక్టర్ కలిసి ఆడి వారిని ఉత్తేజపరిచారు.తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా నిర్వహించుకుంటున్న బతుకమ్మ పండుగలో తొమ్మిది రోజులు రకరకాలుగా గౌరమ్మను కొలుచుకొంటూ, కలిసి కట్టుగా అందరూ ఒకేచోట చేరి ఆడుతూ, పాడుతూ బతుకమ్మను పూజించుకొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం విద్యార్థినులు, వైద్య శాఖ ఉద్యోగినులు, సిబ్బంది, అందరూ పాల్గొని గౌరమ్మను కొలిచి ఆట, పాటలతో సందడి చేసారు.

# నకిలీ విత్తనాల ప్రయోగశాలగా"ముద్దునూరు"

ఫెర్టిలైజర్ షాప్ వర్తకులు నకిలీ విత్తనాల ప్రయోగశాలగా మార్చిన,అనేకమార్లు పలు పత్రికల్లో కథనాలు ప్రచురితమవుతున్న ఏ ఒక్కరి మీద చర్యలు నేటికీ లేకపోవడం చూస్తుంటే రైతులే నేరగాళ్ల లేక చట్టం కొంతమందికి చట్టంగా మారిందా అని చర్చించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. సుమారు 980 ఎకరాలలో వరి పంట,850ఎకరాలలో పత్తి, 520ఎకరాలలో మిర్చి,40 ఎకరాలలో మామిడి, 20ఎకరాలలో ఆయిల్ ఫామ్ ప్రధాన పంటలుగా సాగుతున్న ముద్దునూరు గ్రామంలో ప్రతి సీజన్లో ఏదో ఒక పంట విషయంలో నకిలీ విత్తనంతో రైతులు నష్టపోతున్న వార్తలను చూస్తున్నము. గత సంవత్సరం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఓ రైతు ఏన్కూరు మండలం నుంచి పత్తి విత్తనాలు తీసుకొని వచ్చి నష్టపోగా ఆ విషయం బయటకు పోకుండా వెనువెంటనే కంపెనీకి సంబంధించిన డీలర్ సైలెంట్ గా సెటిల్మెంట్ చేసుకున్నాడని ఆరోపణలు ఉన్నాయి. అదే సంవత్సరం కమ్మ సామాజిక వర్గానికి చెందిన మరో రైతుకు నకిలీ బెండ విత్తనాలతో నష్టపోగా,హార్టికల్చర్ ఆఫీసర్ కు సమాచారం ఇవ్వగా పలు కారణాలతో రైతు పంటను పీకి వేసిన తర్వాత సైంటిస్ట్ ని తీసుకువచ్చిన ఘనత నాటి అధికారులది అని రైతులు తమ బాధను వెలగక్కారు.సుజాతనగర్,ముదిగొండ మండలానికి చెందిన ఫెర్టిలైజర్ షాప్ ల నుంచి మిరప విత్తనాలు తీసుకొచ్చి నర్సరీ రైతులు నష్టపోతే ,పలు పత్రికలలో వార్త వెలువడిన వెంటనే కంపెనీ డీలర్లు రాగా రైతులు నిర్బంధిస్తే విత్తన ఖరీదు ఇచ్చి వెళ్లిన ఘటన ఈ గ్రామ రెవెన్యూ రైతులదే అని పలువురు చర్చించుకుంటున్నారు.బయట మార్కెట్లలో విత్తనాలు కొంటే నకిలీ వస్తున్నాయని ఏజెంట్ ద్వారా కంపెనీతో ముందుగానే అగ్రిమెంట్తో మొక్కజొన్న వ్యవసాయం వేస్తే అందులోనూ కల్తీ విత్తనాలతో నష్టపోయి, పోలీస్ స్టేషన్ కు చేసిన మొదలైన ఘటన ఈ గ్రామ పంచాయతీ రైతులది.ప్రస్తుత సీజన్లో వైరాలోని ఓ వ్యక్తిని కంపెనీ నుండి విత్తనాల వద్ద సంచులు తీసుకుని వచ్చి నారు పోసిన మొలక రాకపోవడంతో విషయం తెలుసుకున్న డీలర్ వెను వెంటనే నష్టపరిహారాన్ని చెల్లించి విషయం బయటకు పోక్కకుండా జాగ్రత్త పడ్డాడని రైతులు అంటున్నారు.ఇదే గ్రామంలో మరో రైతు వైరాలోని మరో విత్తన దుకాణం నుండి తులసి సీడ్స్ వారి అకిరా పత్తి విత్తనాలు తీసుకొని వచ్చి పత్తి పంట వేసి 105 రోజులు కావస్తున్న ఆరడుగులు పెరిగింది గాని పూత,పింద సరిగ్గా రాలేదని,ఒక్క ఎకరానికి 50 నుంచి 60 వేలు ఖర్చుపెట్టిన ఒక్కొక్క మొక్కకు 15-18 కంటే కాయలు ఎక్కువ లేవని,దీంతో తీవ్రంగా నష్టపోయామని తన గోడును వైరాలోని విత్తన కంపెనీ డీలర్కు తెలియజేయగ,మంగళవారం సంబంధిత విత్తన కంపెనీకి సంబంధించిన ఉద్యోగులు పంటను పరిశీలించారని రైతులంటున్నారు.ఇలా గత రెండు సంవత్సరాల నుంచి ప్రతి పంట సీజన్లో నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోతున్న, ప్రభుత్వ పెద్దలు చెప్పున్నట్టు ఏ ఒక్క కంపెనీ మీద గాని,ఏ డీలర్ మీద గాని ఒక కేసు నమోదు అవ్వకపోవడం, కనీసం సంబంధిత శాఖ అధికారుల పైపు నుంచి చర్యలు లేకపోవడం చూస్తుంటే అనేక అనుమానాలకు తావిస్తుందనీ మండల పరిధిలోని రైతులు చర్చించుకుంటున్నారు.

# గణేష్ టెంపుల్ ఏరియాలో హత్య

రామ్మోహన్ రావు తన ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేస్తుండగా, గుర్తు తెలియని వ్యక్తి ముఖానికి మాస్కులు ధరించి ఇంటి వద్దకు వచ్చారు. ఆయనను బయటకు పిలిచి, సుత్తితో తలపై బలంగా దాడి చేశారు. తీవ్ర రక్తస్రావం కావడంతో రామ్మోహన్ రావు అక్కడికక్కడే మృతి చెందారు. దాడి అనంతరం నిందితుడు ద్విచక్ర వాహనంపై పరారైనట్లుగా తెలుస్తోంది. నిందితుడు ద్విచక్ర వాహనంపై వెనక కూర్చోగా, మాస్క్ ధరించిన మరో వ్యక్తి కూడా వాహనం నడిపినట్లు స్థానికులు చెబుతున్నారు. సమాచారం అందుకున్న వెంటనే డీఎస్పీ రెహమాన్, 3 టౌన్ ఇన్స్ పెక్టర్ శివప్రసాద్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పరిసర ప్రాంతాల్లోని సీసీ కెమెరాలను పరిశీలిస్తూ, నిందితులను గుర్తించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ హత్యకు గల కారణాలపై పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. పాత కక్షలు, మరే ఇతర కారణాలు ఉన్నాయా...? అనే కోణంలో విచారణ సాగిస్తున్నారు.

# ఇసుక అక్రమ రవాణా లారీలు పట్టివేత...





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - మండల పరిధిలోని నాగుపల్లి గ్రామ శివారులలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము నుండి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న రెండు లారీలను మంగళవారం స్థానిక పోలీసులు గుర్తించి ఎటువంటి అనుమతి పత్రాలు లేనందున స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక యస్ ఐ సాయి కిషోర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కొవ్వూరు ఇసుక ర్యాంపు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు లారీలను సీజ్ చేసి రవాణా నిర్వహిస్తున్న ఒక లారీలో ఇద్దరు ఒక లారీలో ఒకరిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి



కార్యక్రమాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచార వ్యూహాలు తదితర అంశాలపై చర్చ జరిగింది.

కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు. జిల్లాలోని విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో వైద్యాధికారుల సహకారంతో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి, అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని, డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా అవసరమైన చికిత్స అందించాలని తెలిపారు.అటవీశాఖ అధికారులు, వారి పరిధిలోని అటవీ భూములను పరిశీలించి, గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఇంటర్ కళాశాలల్లో మాదక ద్రవ్యాల వినియోగ వల్ల కలిగే నష్టాలపై ఈ వారం లో ప్రణాళికలు రూపొందించాలని, యువత, విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటదశలోనే కట్టడి చేయాలని, కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లు, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు.అదనంగా, యువతలో రక్తదానం అవగాహన కల్పించి రక్తదాన శిబిరాలు, అనిమీయ పరీక్షలు నిర్వహించమని, నర్సింగ్, ఎన్సిసి శిక్షణ ద్వారా యువతకు మార్గనిర్దేశం చేయాలని, మాదకద్రవ్య నియంత్రణకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, యంత్ర పరికరాలు సమకూర్చేందుకు అవసరమైన నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఇల్లందు డిఎస్పి చంద్రబాను, ఎక్సైజ్ సూపరెండెంట్ జానయ్య, ఇంటర్మీడియట్ అధికారి వేంకటేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి జయలక్ష్మి, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వ్యర్థాలను కంపోస్టుగా మల్చటంపై అవగాహన





**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో వ్యర్థపదార్థాలను ఉపయోగించి కంపోస్టుగా మలచడం లేదా చెట్లకు సేంద్రియ ఆచ్ఛేదనం (ఆర్గానిక్ మల్చ్) వినియోగించడం అనే కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ కళాశాలలోని పామ్ ఆయిల్ తోటలో నరికిన మట్టలను ష్రెడర్ యంత్రం, మల్చింగ్ అనే ఆధునిక ట్రాక్టర్ యంత్రం వినియోగించి నరికిన మట్టల్ని పొడిగా చేసి దానిని సేంద్రీయ ఎరువుగా మలుచుకోవడం లేదా సేంద్రీయ మల్చింగ్ పదార్ధంగా ఎలా వినియోగించుకోవాలి అనే విషయం విద్యార్థులు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె. హేమంత్ కుమార్ వ్యర్థపదార్థాలను ఉపయోగించి సంపద ఎలా సృష్టించాలి అనే విషయాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి గ్రీన్ క్లబ్ నిర్వాహకురాలు డాక్టర్ నీలిమ, తెలంగాణాలో ఆయిల్ పామ్ విస్తీర్ణం, ప్రాముఖ్యత, ఆయిల్ పామ్ నుండి నరికే మట్టలను సెంద్రీయ ఎరువుగా మార్చడం వల్ల నేలకు పోషకాలను ఎంత మేరకు జోడించగలం అనే విషయాల గురించి తెలియచేసారు. ప్రస్తుత పరిస్థితులలో వ్యర్థాలను ఉపయోగించి విలువైన పదార్ధాలు తయారుచేయడం పట్ల కేంద్ర, రాష్ట్ర స్థాయిలో ఉన్న స్టార్ట్ అప్ లు గురించి విద్యార్థులకు తెలియచేసారు. ఈ కార్యక్రమానికి కళాశాల సిబ్బంది డాక్టర్ రాంప్రసాద్, డాక్టర్ రవికుమార్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ దీపక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సంబరాలకు శక్తి మేరా ఏర్పాట్లు




టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– గోలియా తండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న శ్రీ కోదండ రామాలయం ప్రాంగణంలో బతుకమ్మ సంబరాలకుమహిళలకు శక్తి మేర ఏర్పాట్లు చేశామని ఇల్లందు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ బోడా మంగీలాల్ నాయక్ తెలిపారు. మంగళవారం టేకులపల్లి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మా గ్రామ పంచాయతీ ఏర్పడిన దగ్గరినుండి, బతుకమ్మ సంబరాలు చేస్తున్నామని, గతంలో తన భార్య బోడ నిరోషా సర్పంచ్‌గా ఉన్నప్పుడు బతుకమ్మ సంబరాలకు ఎటువంటి ప్రభుత్వ నిధులు రాలేదని అలాగే ఇప్పుడు కూడా రావటం లేదన్నారు. ఈ విషయం ప్రజలకు తెలియక, అనవసరమైన ఆరోపణలు చేస్తూ ఉన్నారని, అప్పుడు ,ఇప్పుడు మా సొంత ఖర్చులతో పెట్టుకొని చేస్తున్నామన్నారు. రామాలయం దగ్గర మా గ్రామ పంచాయతీతో పాటు, టేకులపల్లి గ్రామపంచాయతీ మహిళలు కూడా బతుకమ్మ ఆడుతున్నారు. అలాగే అక్కడ అయ్యే ఖర్చు కూడా కలిసి పెట్టుకున్నామని, గత సంవత్సరము నుండి టేకులపల్లి జిపి నుండి ఎవరు ఖర్చులు పెట్టడానికి, ముందుకు రావడం లేదని, చెప్పిన కూడా స్పందించడం లేదని, కనుక ఈ సంవత్సరం మా గ్రామ పంచాయతీ పరిధిలో మా శక్తి కొలది,మేము మహిళలకు ఏర్పాట్లు చేశామన్నారు. మా సూచన ఏమిటంటే గతంలో లాగా చేయాలి అంటే ,అక్కడ ఏర్పాట్లు ఖర్చు మాతో పాటు వేసుకొని ఘనంగా జరుపుకుందాము. లేదంటే మా శక్తి కొలది మేము జరుపుకుంటాము. దయచేసి ఇష్టం ఉన్న వారు వచ్చి, బతుకమ్మ సంబరాలలో పాల్గొనండి. లేనియెడల మీది మీరు చూసుకోండి. మా గ్రామ పంచాయతీకి వచ్చి, మాపై అనవసరమైన ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూక్య హరి, గుగులోత్ బిచ్చు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు పారదర్శకంగా జరగాలి

**– జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య(మేజర్ న్యూస్)– జిల్లావ్యాప్తంగా పత్తి కొనుగోలు పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ, మార్కెటింగ్, ప్రణాళిక, రవాణా, పోలీస్ శాఖలతో పత్తి కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా పత్రిక కొనుగోలు పూర్తిస్థాయిలో పారదర్శకంగా రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వ విధానాల ప్రకారం న్యాయమైన మద్దతు ధర పొందేలా ప్రతి అధికారి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 2025–26 గాను పత్తికి మద్దతు ధర రూ 8110లు ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. పత్తి కొనుగోలు చేపట్టడానికి గాను సీసీ ఐ క్రింద ఆరు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. పత్తి కొనుగోలు కేంద్రాల్లో తూకం విషయంలో ఎటువంటి లోపాలు లేకుండా, రైతు ఇచ్చిన పత్తి బరువును కచ్చితంగా నమోదు కావాలని, వ్యాప్తంగా ఉన్న వే బ్రిడ్జి లను తనిఖీ చేయాలని తూనికలు కొలతల శాఖల అధికారులను ఆదేశించారు. రైతులకు చెల్లింపులు ఆలస్యం కాకుండా సకాలంలో జరగాలని ఇందుకోసం పారదర్శక వ్యవస్థను అమలు చేయాలని సూచించారు. పత్తి మిల్లుల వద్ద ఎటువంటి అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పత్తి దిగుబడి అనంతరం పత్తి కట్టేను బయో చార్ తయారీ ఉపయోగించే విధంగా రైతులలో అవగాహన తీసుకురావాలని మిల్లర్లకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సిపిఓ సంజీవరావు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, మార్కెటింగ్ శాఖ అధికారి నరేందర్, తూనికలు కొలతలు శాఖాధికారి మనోహర్, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, సంబంధిత శాఖల అధికారులు మరియు మిల్లర్లు పాల్గొన్నారు.



## 15వ వార్డు అంగన్వాడి కేంద్రంలో ఘనంగా పోషణ మాస కార్యక్రమం




ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్)–ఇల్లందు పట్టణంలోనీ 15వ వార్డు వెంగళరావు కాలనీ అంగన్వాడి సెంటర్ లో పోషణ మాసం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐసిడిఎస్ సిడిపిఓ అరుణకుమారి ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఒక్క మహత్తరమైన కార్యక్రమాన్ని ప్రతి అంగన్వాడి సెంటర్‌లో నిర్వహిస్తు తల్లి పిల్లల ఆరోగ్య పట్ల జాగ్రత్త వహించి మంచి పోషకారాలు తీసుకోవాలని బోధించారు. అదేవిధంగా ఇలాంటి కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి సెంటర్ లో నిర్వహిస్తామని తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఈ డాక్టర్ రూపేష్ కుమార్ ఎండి,డాక్టర్ అరుణకుమారి, ఏసి డిపిఓ అర్చన,సూపర్వైజర్ రోహిణి, అంగన్వాడి టీచర్ అక్కిరాజు శారద,అంగన్వాడి ఆయా రాగం రజిత, ఆర్.బి.ఎస్.కె టీంతోపాటు వార్డు ప్రజలు మహిళలు కిశోర బాలికలు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా విజృంభిస్తున్న విష జ్వరాలు

**–గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి**

**– చాంద్ పాషా డిమాండ్**




జూలూరుపాడు,సూర్య(మేజర్‌న్యూస్)– జూలూరుపాడు మండల వ్యాప్తంగా గ్రామాల్లో విష జ్వరాలు,సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయని ఏఐవైఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కె చాంద్ పాషా పేర్కొన్నారు. వైద్య అధికారులు జ్వరాలను అరికట్టేందుకు తక్షణమే మండలంలోని గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం అందించాలని చాంద్ పాషా డిమాండ్ చేసారు. తీవ్ర వర్షాలకు తేమవల్ల గ్రామాల్లో విష జ్వరాలు డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ విజృంభించి ప్రజలు మంచాన పడుతున్నారని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. మండల వైద్య అధికారులు గ్రామాల్లో శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యాన్ని అందివ్వాలని చాంద్‌పాషా డిమాండ్ చేసారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వసతులు కల్పించి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని కోరారు. జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఖాళీగా పోస్టులను భర్తీ చేయాలని, రక్త పరీక్షా కేంద్రంలో అదనపు సిబ్బందిని నియమించాలని అయన డిమాండ్ చేసారు.

## నూతన ఎస్ఐకి శాలువాతో సన్మానం

టేకులపల్లి, సూర్య(మేజర్‌న్యూస్)– టేకులపల్లి మండలంలోని బోడు పోలీస్ స్టేషన్‌లో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ.పి.శ్రీనివాస్ రెడ్డి, కామేపల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీ పై వెల్లిన ఎస్ఐ. శ్రీకాంత్‌లను టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షులు నెలవెల్లి నరసింహారావు, ఉప అధ్యక్షులు, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి అరవ వెంకటేష్‌లు శాలువాలతో మంగళవారం సన్మానించారు.



# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

-రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు
-దుమ్ముగూడెం,బూర్గంపాడు పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శన







**బూర్గంపాడు/దుమ్ముగూడెం, సూర్య(మేజర్ న్యూస్)-** కోడిపందాలు,పేకాట,బెట్టింగులు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. మంగళవారం దుమ్ముగూడెం, బూర్గంపాడు పోలీస్ స్టేషన్లను ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.నిత్యం ఏజెన్సీ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘా పెంచి దొంగతనాల కట్టడికి కృషి చేయాలని అన్నారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాద నివారణ చర్యలను చేపట్టాలని సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతీ ప్రదేశంలో “నేను సైతం” కార్యక్రమంలో భాగంగా ప్రజలను భాగస్వాములను చేస్తూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కోరారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.గంజాయి వంటి మత్తు పదార్ధాలను అక్రమంగా రవాణా చేసే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి సేవించే ప్రదేశాలను గుర్తించి,నిత్యం అట్టి ప్రదేశాలలో పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు.

# న్యాయవాద రక్షణచట్టం తక్షణమే అమలు చేయాలి

-రిలే నిరాహారదీక్ష చేపట్టిన ఇల్లందు బార్ అసోసియేషన్





**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణ వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో న్యాయవాదులపై దాడులు పరిపాటిగా మారాయి. అనునిత్యం కక్షిదారుల కొరకు వివిధవర్గాల ప్రజలకోసం పాటుపడే న్యాయవాదులపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో న్యాయవాద రక్షణచట్టాన్ని తక్షణమే అమల్లోకి తీసుకురావాలని తెలంగాణ రాష్ట్ర న్యాయవాదుల ఫెడరేషన్ పిలుపుమేరకు ఇల్లందు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కోర్టు ప్రాంగణంలో నిరాహారదీక్షలు చేపట్టి నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మున్ముందు న్యాయవాదులపై దాడులకు పాల్పడితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు తెలియజేశారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి న్యాయవాద రక్షణచట్టాన్ని తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ చేపట్టిన ఈ దీక్షలకు బీఆర్ఎస్ ఉద్యమనాయకులు దిండిగల రాజేందర్, ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు జాఫర్ హుస్సేన్, లలిత్ కుమార్ పాసిలు స్వయంగా వెళ్ళి సంఘీభావం తెలిపారు.న్యాయవాదులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తికార్తిక్, సీనియర్ న్యాయవాదులు ఎస్.వెంకటేశ్వర్లు ఎన్.మల్లికార్జునరావు, పి.బాలకృష్ణ , ఎస్.వెంకట నరసయ్య, పి.వెంకట నరసయ్య, మామిడి సత్యప్రకాష్, పైల జయప్రకాష్, పొన్నం అనిల్ కుమార్, సిహెచ్ నవీన్ కుమార్, పి.ధనుంజయ్ రావు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# కాంట్రాక్టు కార్మికులకు తీరని అన్యాయం.




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణి వార్షిక లాభాలలో కాంట్రాక్టు కార్మికులకు కేవలం రూ 500 లు మాత్రమే పెంచి తీరని అన్యాయం చేశారని ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు డి ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం కోయగూడెం ఎల్ ఎస్ ఎన్ క్యాంపులో జరిగిన కాంట్రాక్ట్ కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ గత సంవత్సరం రూ 5 వేలను స్పెషల్ ఇన్సెంటివ్ పేరిట ,లాభాల్లో వాటాను పంచిన, సింగరేణి యాజమాన్యం ,సానుకూలంగా స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం, ఈ సంవత్సరం కొంత మెరుగ్గా ఉంటుందని ,కాంట్రాక్టు కార్మికులు ఆశించారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు కార్మికులకు రూ 500 లు పెంచి ,నిరాశ పరిచిందన్నారు. సింగరేణి లాభాలలో కాంట్రాక్ట్ ఓ బి, వివిధ విభాగాల కార్మికుల శ్రమ ఎంతో ఉందని ,వారి శ్రమకు తగ్గట్టుగా ఈ లాభాలలో వాటాను ప్రకటించకపోవడం, బాధాకరమన్నారు. ప్రభుత్వం పునరాలోచించి, సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. సింగరేణి కాంగ్రెస్ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా, సింగరేణి వ్యాప్తంగా ప్రభుత్వం ప్రకటించిన లాభాల వాటా పై నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, యాదగిరి, మోహన్, రామదాస్, వీరన్న, రామ, మాన్సింగ్, రత్నాచారి తదితరులు పాల్గొన్నారు

## రైతు పంట అవసరాలకు సరిపడ ఎరువులను సప్లయ్ చేయాలి

-పత్తి దిగుమతి పై ఉన్న.11 శాతం సుంకం ఎత్తివేతను రద్దు చేయాలీ
-ఏఐయూకేఎస్ డిమాండ్.



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఏఐయూకేఎస్ పాల్వంచ మండల కమిటీ ఆధ్వర్యం లో స్థానిక పాల్వంచ మండల తాసిల్దార్ కి మెమొరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐయూకేఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు కల్లూరి.కిషోర్ మాట్లాడుతూ అనునిత్యం రైతంగం యూరియా కోసం క్యూలో నిలబడి అనేక ఇబ్బందులు పడుతూ రోజుల తరబడి తిండి, నీళ్లు లేకుండా ఉదయం సాయంకాలం వరకు ఉంటూ ఇచ్చే రెండు కట్టల కోసం ఇబ్బందులు పడుతున్నారరన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులందరికీ యూరియాను సరపరచేయాలన్నారు. అదేవిధంగా పత్తి పత్తి విదేశీ దిగుమతులపై 11 శాతం పనులను కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ఎత్తివేసింది, మన ఎగుమతులపై అమెరికా 50 శాతం పన్నులను అమెరికా విధించింది పత్తి దిగుమతులపై 50 శాతం పన్నులను విధించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విశాలమైనది పోడు వ్యవసాయం అధికంగా ఉన్నది పట్టాల సమస్యలను ఈ ప్రభుత్వం కూడా పూర్తిగా పరిష్కరించలేదు, పైగా అడవుల పరిరక్షణ పేరుతో పచ్చని పైరులను నాశనం చేస్తున్నారు రైతులపై కేసులు పెట్టి బెదిరిస్తున్నారన్నారు.మహిళలపై కూడా దాడులు చేస్తున్నారు ట్రాక్టర్లను సీజ్ చేస్తున్నారు ప్రభుత్వం జోక్యం చేసుకోని ఫారెస్టు సిబ్బంది దాడులను కట్టడిచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదే విధంగా ఇటీవల కురిసిన అధిక వర్షాల వలన నష్టపోయిన రైతులకు ఎకరానికి 50వేల నష్టపరిహాన్ని చెల్లించాలన్నారు. రైతాంగం పండించిన పత్తికి కనీసం మద్దతు ధర రూ 10,075లు నిర్ణయించాలన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధర చట్టాన్ని చేయాలని, అలాగే నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు రాయబారపు వెంకటేశ్వర్లు, టియూసిఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్,ప్రగతిశీ మహిళ సంఘం అధ్యక్షురాలు, పద్మ, కుంజా భాస్కర్, రామ్ శ్రీను,జి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో సీఎం రేవంత్ తో అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే



అశ్వారావుపేట టౌన్ సూర్య మేజర్ న్యూస్)- అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ మంగళవారం మేడారంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటుగా పర్యటించారు. ములుగు జిల్లా మేడారంలో గిరిజన దేవతలైన సమ్మక్క సారలమ్మ అమ్మవారి గద్దెల అభివృద్ధి కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి సీతక్క పలువురు మంత్రులు ఎమ్మెల్యేలు కార్పొరేషన్ చైర్మన్లు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఉన్నతాధికారులు కాంగ్రెస్ శ్రేణులు హాజరైన సందర్భంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ కూడా పాల్గొన్నారు. సమ్మక్క సారలమ్మ గద్దెలను ఆధునికంగా అభివృద్ధి చేసి యాత్రికులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నట్లు ముఖ్యమంత్రి గారు వెల్లడించారు ఈ చారిత్రాత్మక నిర్ణయం గిరిజన సమాజంతో పాటు తెలంగాణ ప్రజలకు గర్వకారణమని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అభిప్రాయపడ్డారు.

# రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

### -మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే అవగాహన ర్యాలీ

**మధిర సూర్య మేజర్ న్యూస్**



రోడ్డు నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందనిమధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో మంగళవారం రోడ్డు భద్రత అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనాలలో ప్రయాణించేటప్పుడు సీటు బెల్టు హెల్మెంట్ తప్పకుండా ధరించాలని, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలను తీసుకె ళ్లాలని చెప్పారు. కండీషన్‌లో ఉన్న వాహనాలనే డ్రైవింగ్ చేయాలన్నారు. వాహనాలలో ప్రయాణించే టప్పుడు మద్యం సేవించడం, సెల్‌ఫోన్ చూడడం, నిద్రలేమి వంటి కారణాలతో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించకూ డదని చెప్పారు. అనంతరం నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడుపుతామని ప్రతిజ్ఞ చేశాసారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బి జై దాస్ అధ్యాపక అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావును కలిసిన వాసవి జర్నలిస్ట్ ఫోరమ్ ప్రతినిధులు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



తెలంగాణ బిజెపి రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికైన దేవకి వాసుదేవరావును వాసవి జర్నలిస్ట్ ఫోరమ్ జిల్లా నాయకులు ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ,తెలంగాణలో బిజెపి ఒక బలమైన శక్తిగా అభివృద్ధి చెందుతోందనీ,రాబోయే రోజుల్లో పార్టీ ప్రజల ఆశీస్సులతో అధికారాన్ని చేపడుతుందన్నారు. తనకు అప్పగించిన బాధ్యతను క్రమశిక్షణ, పారదర్శకతతో నిర్వర్తిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రాజకీయ పార్టీ నిధుల వినియోగంలో పారదర్శకత అత్యంత ముఖ్యమని,కార్యకర్తల శ్రమ, ప్రజల సహకారం సమర్థవంతంగా వినియోగించబడేలా కట్టుబడి పని చేస్తానన్నారు. ప్రతి కార్యకర్తకు గౌరవం లభించేలా, పార్టీ క్రమశిక్షణ మరింత బలోపేతం అయ్యేలా కృషి చేస్తాననీ పేర్కొన్నారు. దేవకి వాసుదేవరావు తన సమీక్షలో, ప్రజలతో అనుసంధానం బిజెపి బలానికి మూలం అని,పార్టీకి తోడ్పాటు అందించే ప్రతి ఒక్కరు మన బలమైన స్తంభాలు. మీడియా కూడా ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో ఒక శక్తివంతమైన వేదిక అని ,జర్నలిస్టుల సమర్థ సహకారం ఉండటం మాకు ఆనందంగా ఉంది అని జర్నలిస్ట్ ఫోరమ్ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొదుమూరి భద్రయ్య, టి. సంతోష్ చక్రవర్తి, నూకల రామచంద్ర మూర్తి, వందనపు సామ్రాట్, వందనపు ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే రోజు ముగ్గురి మృతి.. బోనకల్లో విషాద చాయలు

**బోనకల్, సెప్టెంబరు 23 సూర్య (మేజర్ న్యూస్)**

బోనకల్ గ్రామంలో ఒకే రోజు ముగ్గురు మృతి చెందడంతో మంగళవారం విషాద చాయలు అలుముకున్నాయి. గ్రామానికి చెందిన తెల్లాకుల వెంకట నర్సమ్మ, మరిదు నాగమ్మ, భూక్యా సత్యవతి అనారోగ్యంతో మృతి చెందారు. ఒకే రోజు ముగ్గురు మృతి చెందడంతో గ్రామంలో విషాద చాయలు అల ముకున్నాయి.

# ఘనంగా ఐ.ఎన్.టి.యు.సి రజాక్ జన్మదిన వేడుకలు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



స్థానిక సింగరేణిలో మంగళవారం నాడు జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లలో ఐఎన్టియూసి ఫిట్ కార్యదర్శిలు రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు ల ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక పక్షపాతి రజాక్ సింగరేణిలో ఒక సాధారణ ఉద్యోగిగా ఉద్యోగంలో చేరి అంచలంచెలుగా ఎదిగి నిరంతరం కార్మికుల హక్కుల కోసం పోరాడుతూ కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ సహాయ సహకారాలతో కార్మిక సమస్యల పరిష్కారానికి విశేష కృషి చేస్తున్న నాయకుడు రజాక్ అని ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా తాను ముందు ఉండి సమస్య పరిష్కరిస్తాడని తెలియజేశారు. రజాక్ తన సేవలను సింగరేణి సంస్థలో ఉన్న కార్మికులకే కాకుండా ప్రజా క్షేత్రంలో ఎవరికి ఏ ఇబ్బంది కలిగిన అన్న అంటే నేను ఉన్న అని స్పందించే వ్యక్తి మహమ్మద్ రజాక్ అని సత్తుపల్లి సింగరేణి ఉద్యోగుల క్వార్టర్స్ లో కమ్యూనిటీ హాల్ , ఇండోర్ స్టేడియం , పోచమ్మ తల్లి దేవాలయం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించారు అని తెలియజేశారు. రజాక్ తమ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసినటువంటి మహమ్మద్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా కొత్తగూడెం మరియు చుట్టుప్రక్కల ప్రాంతాల్లో చదువుకుంటున్నటువంటి పిల్లలకు పుస్తకాల పంపిణీ ఇతర సామాగ్రి సమకూర్చేవారని తెలియజేశారు. ట్రస్ట్ ద్వారా రజాక్ ఎన్నో సామాజిక సేవలు చేసేవారని తెలియజేశారు. వారి సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం శ్రమశక్తి అవార్డు ఇచ్చారని తెలియజేశారు. ఇంకా భవిష్యత్తులో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరుకున్నారు. వారికి వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , సీతారామరాజు , అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటి , సురేష్ నాయకులు పొట్టి కిరణ్ , రామచందర్ , మురళి , ఆవునూరి రాజేశ్వరరావు , డి.శ్రీనివాస్ , ఎం.రాజశేఖర్ , కోటేశ్వర్ , నజీర్ , అన్వర్ , అజ్మత్ , శ్రీనాథ్ , అరుణ్ , దేగల రాజు , ధనాల రాము , నరేష్ , బావు రమేష్ , అశోక్ , డి.రమేష్ , బాజీ , సాహెబ్ కరీముల్లా , రావుల చంద్రశేఖర్ , శెట్టిపల్లి నవీన్ , దొడ్డపల్లి రమేష్ , ఈర్ల నగేష్ , బండి రామకృష్ణ , మురళి , రెడ్డి , బషీర్ , చారి , మోహన్లాల్ కోరి , అజయ్ , సందీప్ , గుండె రమేష్ , లక్ష్మణరావు , సుభాని ఇతర ముఖ్య నాయకులు , కార్యకర్తలు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# స్కేటింగ్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన త్రివేణి విద్యార్థి

**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్**



ఖమ్మం జిల్లా స్పోర్ట్ అథారిటీ నిర్వహించిన 2025-26 స్పోర్ట్స్ కాంపిటీషన్ లో త్రివేణి స్కూల్ కు చెందిన 4వ తరగతి చదువుతున్న విద్యార్థిని యడ్లపల్లి దేవైశ్య శ్రీ ఉత్తమ ప్రజల కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయింది. ఈనెల 7,8 లో తేదీలో నిర్వహించిన జిల్లా స్థాయి స్కేటింగ్ కాంపిటీషన్ లో అండర్ 10 మహిళా విభాగంలో యడ్లపల్లి దేవైశ్య శ్రీ రింక్ -4, రింక్ -5, రోడ్ - 4 విభాగాలలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయింది. ఈ సందర్భంగా రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా విభాగ అధికారి తుంబురి సునీల్ రెడ్డి పాల్గొని యడ్లపల్లి దేవైశ్య శ్రీ కి మెడల్స్ బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో పథకాలు సాధించి ఖమ్మం జిల్లా ఖ్యాతి పెంపొందించాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చదువులోనే కాకుండా క్రీడల్లో కూడా తమ ప్రతిభను చాటి పాఠశాలకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు మరియుయడ్లపల్లి దేవైశ్య శ్రీ ని అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా విషయాలతో పాటుగా క్రీడలు పట్ల కూడా అభిరుచి కలిగించే కార్యక్రమాలను మరిన్ని చేపట్టి వారిని సర్వతో అభివృద్ధిగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గాయత్రి అవతారంలో అమ్మవారి దివ్య దర్శనం

### -2 వ రోజు దసరా నవరాత్రి ఉత్సవాలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలంలో దసరా నవరాత్రి వేడుకలను వైభోగవేతంగా ప్రారంభించారు. పెనుబల్లి, విఎం బంజర్, గంగదేవిపాడు, ఇతర గ్రామాలలో అమ్మవారి విగ్రహ మందిరాలు ఏర్పాటు చేసి పూలతో బహుకమ్మలను పేర్చి ఉత్సవాలను 9 రోజులు ఘనంగా నిర్వహించనున్నారు. ఇందావరోజు అమ్మవారు గాయత్రి దేవి అవతారంలో దేదిప్యమానంగా వెలుగొందుతూ భక్తులకు దర్శనమిచ్చి పూజలు అందుకున్నారు. గంగదేవి పాడు గ్రామంలో చందులాల్ నాయక్ మెమోరియల్ ట్రైబల్ వెల్ఫేర్ చారటబుల్ ట్రస్ట్ వద్ద భానోతు జగన్ ఆధ్వర్యంలో, శివాలయం వద్ద, విఎం బంజర్ గ్రామంలో ఎన్ఎస్పి కాలువ వద్ద శ్రీ దుర్గ మల్లికార్జున స్వామి ఆలయంలో, పెనుబల్లి రామాలయంలో, విఎంబంజర్ వంగా సీతారామయ్య వీధిలో, హనుమాన్ నగర్ లో దుర్గమ్మ అమ్మవారి మందిరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు బతుకమ్మలు పేర్చి బతుకమ్మ గేయాల ఆలాపనలు , కోలాటలు ఆడి బతుకమ్మ లను భక్తి శ్రద్దలతో పూజలు చేశారు. విఎం బంజర్ గ్రామంలో శ్రీ రాజసాయి మధిరంలో దుర్గ అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మిట్టపల్లి నరేంద్ర, నాగలక్ష్మి దంపతులు విలువ కలిగిన నక్షత్ర మాల దీపాన్ని అమ్మవారికి బహుకరించారు. అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాలలో భక్తులు గాయత్రి అమ్మవారిని కనులరా దర్శించి తీర్ద ప్రసాదలను స్వీకరించారు.

## భక్తులు నడుమ రెండవ రోజు పూజలు ప్రారంభం



కల్లూరు సూర్య టౌన్ న్యూస్ సెప్టెంబర్ 23 : మున్సిపాలిటీ పరిధి యన్ ఎస్ పీ క్రాస్ రోడ్ తిరువూరు వెళ్లే రోడ్డు ప్రక్కన గల శ్రీదేవి శరన్నవ రాత్రులలో రెండవ రోజు శుద్ధ విదియ మంగళవారం రోజు శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారు అందులో భాగంగా మంగళవారం పూజా కార్యక్రమం వివరాలు ఈ విధంగా ఉన్నాయి యలమంచలి సత్యనారాయణ శాస్త్రి (హైటెక్ అయ్యగారు) సమక్షంలో అమ్మవారికి శ్రీ గాయత్రి అష్టోత్తర కుంకుమార్చన పూజ మరియు పంచహారతులు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు

# ప్రభుత్వ హాస్పిటల్ కాన్పుల సంఖ్య పెంచాలి

–జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్.రాజశేఖర్ గౌడ్

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

ప్రభుత్వ హాస్పిటల్ లో కాన్పుల సంఖ్య ను మరింత పెంచాలని జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్.కె. రాజశేఖర్ గౌడ్ సూచించారు. నేలకొండపల్లి,బోదులబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు,ఐసీడీఎస్ సిబ్బంది తో మంగళవారం ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం హాస్పిటల్ లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు.ప్రసవాల సంఖ్య ను పెంచేందుకు వారిలో చైతన్యం తీసుకురావాలని సూచించారు.ఈ నెలలో డెలివరి కావాల్సిన 35 మందిని ఉన్నారని వారిలో కనీసం 10 మంది ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరి లో కాన్పులు జరిగేలా చూడాలని అన్నారు. సాధారణ ప్రసవాలు జరిగేలా వైద్యులు సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రవేట్ హాస్పిటల్స్ వైపు వెళ్లవద్దని సూచించారు. మంత్రి శ్రీనివాస్ రెడ్డి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రత్యేక దృష్టి సారించి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని అన్నారు.ఇందుకోసం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. క్రమనకు గురైన ఆస్పటల్ స్థలమును స్వాధీనం చేసుకోవాలని, 50 పడకల ఆసుపత్రిగా



అప్ గ్రేడ్ చేసి అన్ని సౌకర్యాలు కల్పించాలని పసుమర్తి శ్రీనివాస్ వినతిపత్రం అందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం డాక్టర్ చందు నాయక్,పాలేరు నియోజకవర్గం స్పెషలాఫీసర్ ఎల్ రమేష్, వైద్యాధికారులు డాక్టర్ మంగళ,డాక్టర్ శ్రావణ్ కుమార్,ఎండి సన,బి. గౌతమ్,ఐసిడిఎస్ ఎ సి డి పి ఓ రత్నకుమారి, సూపర్వైజర్లు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి మండలంలో ఆదిసేవా కేంద్రాలు ప్రారంభం..





సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్ 23)మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాలలో ఉసిరి కాయలపల్లి, పేరుపల్లి ,మాదారం లలో ఆది సేవా కేంద్రాలు ప్రారంభించడం జరిగింది. ప్రతిజ్ఞ చేసి,ర్యాలీ లో భాగంగా ఊర్లో తిరుగుతూ సమస్యలు తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిడి టిడబ్ల్యు శ్రీమతి ఎన్ విజయలక్ష్మి మేడం గారు,ఏపిఎంఓ రాములు, ఐసిడిఎస్ సూపర్వైసర్ శ్రీమతి మాలతి మేడం పంచాయతీ సెక్రటరీ లు నిరంజన్,విజయ్, సురేష్ ,గ్రామస్తులు,టిడబ్ల్యు జూనియర్ అసిస్టెంట్ పాషా అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్స్,విఓఎ,ఎంఎల్ హెచ్ పి అధికార అనధికారులు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిట్ చైర్ పర్సన్స్ గా విజయ కుమారి సుధారాణి ఎంపిక..





సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి కారేపల్లి సెప్టెంబర్ 23)మండల కేంద్రంలోని కారేపల్లి జూనియర్ కళాశాల లో జరిగిన సమావేశంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సెంట్రల్ అసోసియేషన్ మహిళా విభాగం కార్యవర్గంలోకి వైస్ – చైర్ పర్సన్ గా కారేపల్లి ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎన్ విజయ కుమారి కో– చైర్ పర్సన్ గా తెలుగు లెక్చరర్ శ్రీమతి పి.సుధారాణి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.తెలంగాణ మహిళా గెజిటెడ్ ఆఫీసర్స్ సమస్యల పరిష్కారానికి ఈ విభాగం పనిచేస్తుంది వీరి ఎంపిక పట్ల తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీ ఏలూరి శ్రీనివాస రావు గారికి కృతజ్ఞతలు తెలుపుతూ శ్రీమతి ఎన్.విజయకుమారి సుధారాణికి కారేపల్లి కళాశాల అధ్యాపక బృందం అభినందనలు తెలియజేశారు.

## ఉరి వేసుకొని మిషన్ భగీరథ కార్మికుడు మృతి.....



ఖమ్మంసూర్య మేజర్ న్యూస్: పాలేరు....గత రెండు రోజులుగా జీతాలు సకాలంలో ఇవ్వడం లేదని ఎల్ అండ్ టి కార్మికులు సమ్మె నోటీసు ఇచ్చి మిషన్ భగీరథ లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికుడు సమ్మెలో పాల్గొన్నారు. కాగా మంగళవారం ఉదయం వరకు సమ్మెలో పాల్గొన్న కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన చందన బోయిన గాంధీ 32 సంవత్సరాలు అనే యువకుడు సమ్మె నుండి ఇంటికి వెళ్లి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా సమ్మెలో ఉన్న తోటి కార్మికులు ఇప్పటి వరకు తమతో సమ్మెలో ఉన్న గాంధీ వేతనాలు సరిగా అందడం లేదని మనస్థాప%శీ%తో ఉరి వేసుకొని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. కాగా సమ్మెలో ఉన్న తోటి కార్మికులు ఇప్పటివరకు తమతో సమ్మెలో ఉన్న గాంధీ వేతనాలు సరిగా అందరం లేదన్న వేదనతో ఉరి వేసుకొని చనిపోయాడు అని చెప్తున్నారు. మృతుడికి భార్య ఇద్దరు బాలికలు ఉన్నారు.కాగా ఎల్ అండ్ టి కార్మికులు గాంధీ మృతదేహంతో పాలేరు మిషన్ భగీరథ ప్లాంట్ వద్ద మృతుడు కుటుంబానికి న్యాయం చేయాలని వెంటనే జీతాలు చెల్లించాలని తెలుపుతున్నారు.

## రెండవ రోజు గాయత్రి దేవి అవతారంలో భక్తులకు దర్శనం



ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్ :– మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ విజయ కోదండరామ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో దేవీ నవరాత్రుల ఉత్సవం లో భాగంగా మంగళవారం రెండో రోజు ఆలయ అర్చకులు శ్రీ వేదాంతం రాధకృష్ణ మాచార్యులు అమ్మవారిని గాయత్రి దేవిగా అలంకరించి, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళలచే కుంకుమ పూజ, లలితా పారాయణం నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ సభ్యులు జంగా.గుర్నాథ్ రెడ్డి, కోనా.రమేష్, దండమూడి సతీష్, తల్లపురెడ్డి. అయ్యప్ప రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## కేజీకేఎస్ జిల్లా కార్యదర్శిగా కొండం కరుణాకర్



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : ఖమ్మం రూరల్ మండలంలోని గోళ్ళపాడు గ్రామానికి చెందిన కొండం కరుణాకర్ తెలంగాణ కల్లగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు.ఖమ్మం నగరంలోని మంచికంటి భవన్లో సోమవారం జరిగిన జిల్లా మహాసభలో కొండం కరుణాకర్ ను జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ... కల్లుగీత కార్మికుల అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. గీత కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కరించేందుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.ఈ సందర్భంగా కరుణాకర్ ను కేజీకేఎస్ నాయకులు,గీత కార్మిక సొసైటీ సభ్యులు, మిత్రులు, బంధువులు అభినందించారు.

## కలకోట ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధించాలి



బోనకల్, సెప్టెంబరు 23 సూర్య (మేజర్ న్యూస్) మండలంలోని కలకోట ఎస్సీ ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధించాలని సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు డిమాండ్ చేశారు. మండలంలోని కలకోట రాళ్ల వాగు వద్ద గతంలో ఏర్పాటు చేసిన లిఫ్టును ఆ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిఫ్ట్ ద్వారా 600 ఎకరాల భూమికి నీళ్లు అందుతున్నాయని, గత ప్రభుత్వ హయంలో పైపులైన్ పనులను కాంట్రాక్టర్ నాసిరకంగా చేయడం వలన అవి పగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. లిఫ్టుడు మరమ్మత్తు పనులను నిర్వహించి రైతుల పొలాలకు నీళ్లు అందించే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మాతంగి శ్రీనివాసరావు, బలుగూరి అచ్చయ్య, మాతంగి జనార్ధన్, బల్లోరి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# విలీన గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి.....

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**-ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండకుండా పటిష్ట చర్యలు**

**-ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 6వ డివిజన్ లో సీసీ రోడ్డు, డ్రైయిన్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**



**ఖమ్మం, సూర్య బ్యూరో సెప్టెంబర్-23:**
ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో విలీనమైన గ్రామాలలో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రివర్యులు, మంగళవారం ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ పరిధి 6వ డివిజన్ లో పర్యటించి మునిసిపల్ నిధులు కోటి 46 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగర కార్పొరేషన్ లో విలీనమైన గ్రామాలలో ఇండ్ల నిర్మాణం త్వరితగతిన జరుగుతుందని, దీనికి అనుగుణంగా కొత్త రోడ్లు, డ్రైయిన్లు నిర్మిస్తున్నామని తెలిపారు. 6వ డివిజన్ పరిధిలో పూర్తి స్థాయిలో రోడ్డు డ్రైన్ నిర్మాణ పనులు పూర్తి చేస్తామని అన్నారు. నగరంలో ఖాళీ స్థలాల యజమానులు బాధ్యత తీసుకొని వారి స్థలం నుంచి దుర్వాసన, దోమలు రాకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా భూమి లెవెలింగ్ చేయాలని, లేని పక్షంలో కార్పొరేషన్ తరపున చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి ఇంటిలో ఇంకుడుగుంతల నిర్మాణం చేసుకోవాలని తద్వారా



భూగర్భ జలాలు పెరిగి, వేసవి కాలంలో మనకు ఉపయోగపడతాయని అన్నారు. మన ఇంటి దగ్గర ఖాళీగా ఉన్న స్థలంలో మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని అన్నారు. నగరంలో జరిగే నూతన నిర్మాణాలను ప్రారంభ దశలోనే సక్రమంగా ఉన్నాయో లేవో టౌన్ ప్లానింగ్ అధికారులు పరిశీలించాలని, రోడ్లను ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ జరిగే నిర్మాణాలకు ప్రారంభ దశలోనే అడ్డుకట్ట వేయాలని మంత్రి ఆదేశించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నగరంలో ప్రజల ప్రయాణానికి సిసి రోడ్లు పెద్ద ఎత్తున నిర్మిస్తున్నామని, ప్రజలకు భవిష్యత్తులో నీటి సమస్య రాకుండా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో ఇంకుడుగుంతలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

అపార్ట్మెంట్ల నిర్మాణసమయంలో తప్పనిసరిగా వాన నీటినీ ఒడిసి పట్టుకునే విధంగా సంపు, ట్యాంక్ లు నిర్మించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, 6వ డివిజన్ కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, మునిసిపల్ కార్పొరేషన్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# పబ్లిసిటీ అసిస్టెంట్ (వీడియో కెమెరామెన్) గా ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయుటకు దరఖాస్తులు ఆహ్వానం ...

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో పబ్లిసిటీ అసిస్టెంట్ (వీడియో కెమెరామెన్) గా ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయుటకు అర్హత గల అభ్యర్థులు ఈ నెల 25 గురువారం సాయంత్రం 5.00 గంటల లోగా దరఖాస్తులు సమర్పించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా డిగ్రీ అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, ఏపీ/తెలంగాణ స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ ద్వారా జారీ చేసిన సినీ ఫోటోగ్రఫీ అర్హత ఉన్నవారికి మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఖమ్మం, జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఈ నెల 25 గురువారం సాయంత్రం 5.00 గంటల లోగా విద్యార్హతల జిరాక్స్ కాపీలు జత చేసి తమ దరఖాస్తును సమర్పించాలని, ఎంపికైన అభ్యర్థులకు నెలకు 27 వేల 130 రూపాయలు వేతనం చెల్లించబడుతుందని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# పాఠశాలలో పిల్లలకు సమగ్ర విద్య అందించడమే లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-నిర్దేశిత లక్ష్యం మేరకు ఎఫ్.ఎల్.ఎన్. తనిఖీలు వంద శాతం పూర్తి చేయాలి, -డిసెంబర్ చివరి నాటికి ఎఫ్.ఎల్.ఎన్. లో గణనీయమైన మార్పు సాధించాలి**

**-కంప్యూటర్ల మరమ్మత్తు పనులు వేగంగా పూర్తి చేయాలి**

**-దసరా తర్వాత 30 రోజుల పాటు Every Child Reads ప్రత్యేక కార్యక్రమం అమలు**

**-విద్యా శాఖపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, సూర్య బ్యూరో సెప్టెంబర్-23:**
పాఠశాలలో పిల్లలకు సమగ్ర విద్య అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్యా శాఖపై సంబంధిత అధికారులతో మంగళవారం సమీక్షించి ఎఫ్.ఎల్.ఎన్., ఆధార్, అపార్ అప్డేషన్, ఎఫ్.ఆర్.ఎస్., భవిత సెంటర్, మధ్యాహ్న భోజనం, తదితర అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించిందని, పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు అందుతున్న విద్యా ప్రమాణాలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ తెలిపారు. ఎఫ్.ఆర్.ఎస్. అమలులో ఖమ్మం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందని, దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. మన జిల్లాలో 90 శాతం ఎఫ్.ఆర్.ఎస్. హాజరు నమోదు జరిగేలా కృషి చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఎఫ్.ఆర్.ఎస్. అమలులో జాబితాలో క్రింది నుంచి ఉన్న పది కాంప్లెక్స్



సి.ఆర్.పి. లకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రాథమిక విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించేందుకు చేపట్టిన ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. ఎం.ఈ.ఓ, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ వారి పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలలను తనిఖీ చేస్తూ ఎఫ్.ఎల్.ఎన్. కార్యక్రమం అమలు పరిశీలించాలని అన్నారు. దసరా తర్వాత ప్రతి వారం డి.ఈ.ఓ. ఆధ్వర్యంలో 4, సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్, ఎం.ఈ.ఓ ల ఆధ్వర్యంలో 6, కాంప్లెక్స్ హెచ్.ఎం. పరిధిలో 5 పాఠశాల లను సందర్శించి ఎఫ్.ఎల్.ఎన్. అమలు తప్పనిసరిగా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో ఉన్న విద్యార్థులకు సమగ్రమైన విద్య అందించడమే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. ఉపాధ్యాయులు ప్రణాళిక బద్ధంగా పనిచేస్తూ డిసెంబర్ చివరి నాటికి ఖమ్మం జిల్లా విద్యార్థుల ఎఫ్.ఎల్.ఎన్. మరింత మెరుగయ్యేలా చూడాలని అన్నారు. ప్రతి అధికారి ముందస్తు షెడ్యూల్ నిర్దేశించుకొని ఎఫ్.ఎల్.ఎన్. తనిఖీలు చేపట్టాలని అన్నారు. ప్రస్తుతం ఎఫ్.ఎల్.ఎన్. తనిఖీలలో జాబితాలో క్రింద నుంచి ఉన్న ఐదు మండలాలు వచ్చే సమావేశం నాటికి ఇంప్రూవ్ కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నెల రోజుల లోపు 100 శాతం తప్పనిసరిగా ఆధార్ కార్డు, అపార్, కుల ధృవీకరణ పత్రం, బర్త్ సర్టిఫికెట్ ఉండాలని, దీనికి అనుగుణంగా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, మండలాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. 3 నుంచి 6 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు నేర్పే అంశాలు జీవితాంతం చాలా ఉపయోగపడతాయని చాలా స్టడీస్ చెప్తున్నాయని అన్నారు. ప్రభుత్వం ఖమ్మం జిల్లాలో 28 అంగన్వాడీ కేంద్రాలను ప్రి ప్రైమరీ విద్య వ్యవస్థ ఏర్పాటుకు నిధులు మంజూరు చేసిందని, దసరా సెలవులో అవసరమైన మరమ్మత్తు పనులు పూర్తి చేసిన తర్వాత పండుగ వాతావరణంలో ప్రీ ప్రైమరీ విద్యాసంస్థలను ప్రారంభోత్సవం చేయాలని అన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో నియమించే



ఆయాల ఎంపిక పారదర్శకంగా జరగాలని అన్నారు. వర్క్ అడ్జెస్ట్ మెంట్ ప్రకారం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఉపాధ్యాయులు సంబంధిత పాఠశాలలో తప్పనిసరిగా రిపోర్ట్ చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో మరమ్మత్తుకు గురైన కంప్యూటర్ లను బాగు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పీఎం పోషన్ మధ్యాహ్న భోజనం పథకం క్రింద ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే ప్రతి విద్యార్థికి నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు. జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు నిర్ణీత షెడ్యూల్ ప్రకారం మధ్యాహ్న భోజనం పరిశీలించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు 4 హౌస్ గా విభజించి వారి మధ్య క్రీడల్లో మంచి ఆరోగ్యకరమైన పోటీ ఉండేలా చూడాలని అన్నారు. పాఠశాలలకు చేరిన రెండవ జత ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ వివరాలు ఆన్లైన్ లో అప్డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మార్చి నాటికి వంద శాతం డైట్ భవనం నిర్మాణ పూర్తి చేయాలని అన్నారు. 20 భవిత సెంటర్ లలో చేపట్టిన మరమ్మత్తు పనులు అక్టోబర్ 15 నాటికి పూర్తి చేయాలని, ఈ పనులను మండల విద్యాశాఖ అధికారులు దగ్గర ఉండి పనులు చేయించాలని అన్నారు. దసరా సెలవుల తర్వాత %జుజవతీఎ ఎష్ట్రఱశ్రీస =ఝుంం% పేరిట 30 రోజుల పాటు ప్రత్యేక క్యాంపెయిన్ చేపట్టాలని, 1 నుంచి 5వ తరగతి చదివే పిల్లలకు ప్రతి రోజు ఒక గంట సమయం రీడింగ్ స్కిల్ పెరిగేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, విద్యాశాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, ఎంఈఓలు, కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లు, మండల నోడల్ అధికారులు, సి.ఆర్.పి.లు, ఎం.ఐ.ఎస్. కో ఆర్డినేటర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి.లో ముగిసిన 5 రోజుల సర్వీస్ నౌ వర్క్ షాప్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ప్రముఖ బహుళజాతి సాఫ్ట్ వేర్ సంస్థ సర్వీస్ నౌ సర్టిఫికేషన్ 5 రోజుల శిక్షణా తరగతులు మంగళవారం తో ముగిసాయని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. పారిశ్రామిక అనుభవం కలిగిన నిపుణులు ఎం. నోవా పర్యవేక్షణలో గత ఐదు రోజులుగా నిర్వ హించబడిన సర్వీస్ నౌ వర్క్ షాప్ విద్యార్థులకు సిస్టమ్ అడ్మినిస్ట్రేషన్ మరియు అప్లికేషన్ డెవలప్మెంట్లపై తమ నైపుణ్యాలను పెంచుకోవటానికి ఎంతో ఉపయోగపడిందని ముగింపు కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. తమ కళాశాలలో ఎంపిక చేయబ డిన చివరి సంవత్సర కంప్యూటర్ సైన్స్ విద్యార్థులనుద్దేశించి ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సర్టిఫైడ్ సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్, సర్టిఫైడ్ అప్లికేషన్ డెవలపర్ వంటి వివిధ అంశాలపై అవగాహన కల్పించామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. అమెరికా కేంద్రంగా నిర్వహించబడుతున్న సర్వీస్ నౌ సర్టిఫికేషన్ ద్వారా వివిధ బహుళజాతి కంపెనీలలో ఉద్యోగాలు పొం దగలరని, విద్యార్థులు ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగి ంచుకోవాలని సూచించారు. లాజిక్ వైల్ సంస్థ వారి సహకారంతో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. వాల్ మార్ట్, అమెజాన్ తో పాటు వివిధ ఫార్చ్యూన్ 500 కంపెనీలు క్లేంట్ గా కలిగిన సర్వీస్ నౌ, తమ కళాశాలను గుర్తించి, తమ విద్యార్థులకు సర్టిఫికేషన్ కు అవకాశం కల్పించిందని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ శిక్షణ ద్వారా సర్టిఫికేట్ సాధించిన విద్యార్థులకు బహుళజాతి కంపెనీలైన హెచ్.సి.ఎల్., టి.సి.ఎస్. వంటి సంస్థలలో ఉద్యోగ అవకాశాలు పొందుతారని తెలిపారు. తదనంతర కార్యక్రమంలో ట్రైనర్ ఎం. నోవా ను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రైనర్ ఎం. నోవా, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివా సరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ డా. జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు అభివృద్ధి కార్యకమాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –**
మండలంలోని పలు గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులను వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ బుధవారం ప్రారంభించనున్నారు. నూతన గ్రామపంచాయతీ లలో నిర్మిం చిన పంచాయతీ కార్యాలయ భవనాలను ఎమ్మెల్యే ప్రారంభిస్తారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్ ప్రకటనలో తెలిపారు. జూలూరుపాడు నుంచి పాపకొల్లు వరకు నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేయనున్నారని, పలు గ్రామాల్లో సిసి రోడ్ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పాల్గొంటారని, అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలొ లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని మంగీలాల్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలొ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘ అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు పాల్గొనవలసిందిగా కోరారు.

## దసరాకు ఊరెళ్తున్నారా... భద్రం

### –ఎస్ హెచ్ ఓ యయాతి రాజు



**అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–**
అశ్వరావుపేట పట్టణంలో దసరా సెలవుల నేపధ్యంలో ఊర్లకు వెళ్లేవారికి ఎస్ హెచ్ ఓ య యాతి రాజు మంగళవారం ఒక ప్రకటనలో పలు సూచనలు చేశారు. ఎక్కువ రోజులు ఊరెళ్లే వారు స్థానిక పోలీస్ స్టేషన్లో స మాచారం ఇవ్వవలసిందిగా, ఇం టి తాళాలు పూలకుండీలు, షూ రాక్స్, డోర్ మాట్స్ కింద పెట్టరాదని, ఇంటి తాళాలు విలువైన వస్తువులు తమవెంటే తీసుకెళ్లాలని, వాహనాలను ఇంటి ఆవరణలో పార్క్ చేయాలని, వాహనాల డిక్కీలో విలువైన వస్తువులు పెట్టరాదని, పని మనుషులు ఉంటే రోజు వాకిలి ఊడ్చాల్సిందిగా చెప్పాలని, ఇంటి డోర్కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాలను ఆన్లైన్ ద్వారా తరచూ పరిశీలించుకోవాలని, డివిఆర్ కనబడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశంలో పెట్టాలని, ఊరు వెళుతున్న విషయంను సోషల్ మీడియాలో పోస్ట్ చేయరాదని, కొత్త వ్యక్తుల కదలికను గుర్తిస్తే తక్షణమే 100 డైల్ చేయాలని, పోలీసులతో సమన్వయం ద్వారా చోరీలను నియంత్రణ సులభం అవుతుందని తెలియజేశారు.

## నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాల తయారీ ముఠా అరెస్టు.. రిమాండ్ కు తరలింపు

### : ఎస్సై కూసుమంచి



**కూసుమంచి– సూర్య (మేజర్ న్యూస్)–**
కూసుమంచి మండలం జక్కే పల్లి గ్రామానికి చెందిన కొంతమంది రైతుకు పటా ్టదారు పాస్ బుక్స్ ఇప్పిస్తామని డబ్బులు తీసుకొని నకిలీ పట్టాదారు పాస్ బుక్స్ తయరు చేసి ఇచ్చారనిజక్కేపల్లి గ్రామానికి చెందిన కళ్ళెం అంజిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు కూసుమంచి ఎస్సై నాగరాజు తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున గంగాబండ తండ ఫ్లై ఓవర్ దగ్గర నకిలీ పాస్ పుస్తకాల తయారీ చేస్తున్న ఐదుగురు ముఠా సభ్యులనుకూసుమంచి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. నిందుతుల నుండి రెండు కార్లు,10 నకిలీ పట్టాదారు పాస్ బుక్స్ స్వాదినం చేసుకునట్లు తెలిపారు.

**నిందితుల వివరాలు**

1. కొత్త జీవన్ రెడ్డి, 53 సం.లు, జక్కేపల్లి గ్రామము కూసుమంచి మండలం. , 2 .కొండూరి కార్తీక్ 36సం, గార్ల బయ్యారం, మహబూబాద్ జిల్లా ప్రస్తుతం సాయిగణేష్ నగర్, ఖమ్మం ,3.పారిపత్తి సాయి కుశాల్, :28 సం.ల, టిచర్స్ కాలనీ, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , 4, జక్కపల్లి వరప్రసాద్ 39 సం. ఇందిరా నగర్ కాలనీ, లక్ష్మీదేవిపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , 5.నందమూరి లక్ష్మన్ రావు:43 సం. బొక్కలగడ్డ, మంచికంటి నగర్, ఖమ్మం, ప్రస్తుతం మసీద్ ఏరియా, %సాఖ% ప్రింటింగ్స్, సారాపాక, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,

**స్వాదినపరచుకున్న సొత్తు వివరములు**

1.TS 28 K 8811 మహింద్రా థార్ కారు, 2.TG 28 3779 గల ఏర్టిగా కారు, 3.తయారు చేసిన దొంగ పట్టాదారు పాస్ బుక్స్–10.

## అన్నప్రాసన్న వేడుకలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –**
మండల పరిధిలోని పట్వారిగూడెం గ్రామంలో మంగళవారం జరిగిన శ్రీరాముల చక్రధరరావు మనవరాలు చిన్నారి ఆర్విక అన్నప్రాసన్న వేడుకలో మాజీ జెడ్పిటిసి, ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు పైడి వెంకటేశ్వరరావు పాల్గొని చిన్నారికి అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ క్రమంలోనే కార్యక్రమా నికి విచ్చేసిన పలువురు సన్నిహితులను వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పైడితోపాటు కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు పాల్గొన్నారు.

## నాగా సీతారాములును అభినందించిన పసుపులేటి వీరబాబు



**సుజాతనగర్,సూర్య(మేజర్ న్యూస్)–**
భద్రాద్రి జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగాసీతారాములు ను గ్రేటర్ ఎక్సలెన్సీ దక్కడం పట్ల గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం సుజాతనగర్ లోని వారి స్వగృహంలో శాలువాతో సత్కరించి సన్మానించారు. అనంతరం వీరబాబు మాట్లాడుతు పార్టీ అభివృద్ధి కోసం ఎన్నో కార్యక్రమాలు చేసి ఎన్ ఎస్ యూ ఐ జనరల్ సెక్రటరీ స్థాయి నుండి టీపీసీసీ జనరల్ సెక్రటరీగా ఎదిగిన తీరును ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అటు పార్టీకి ఇటు ప్రజలకు అన్ని విధాలుగా సేవలందిస్తు అందరివాడుగా పేరున్న సీతారాములు రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు.

## వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–**
ఇంటి పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవ డంతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటిం చాలని ఎంఎల్ హెచ్ పి ప్రియాంక, ఏఎన్ఎం అరుణకుమారి సూచించారు. మంగళవారం మం డల పరిధిలోని గోర్కల మడుగు, నల్లచెలక గ్రామాలలో వైద్య శిబిరం నిర్వహించి రోగులకు మందులను పంపిణీ చేశారు. అనంతరం ఇంటింటికి తిరు గుతూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పిం చారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు లక్ష్మీ, సమ్మక్క, పద్మ పాల్గొన్నారు.

## బాణసంచా దుకాణాల అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి: పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం కమిషనరేట్ పరిధిలో బాణసంచా దుకాణాలు పెట్టుకోదలచిన వ్యాపారులు సెప్టెంబర్ 24 నుండి అక్టోబర్ 01 తేది సాయంత్రం లోపు ఆయా డివిజన్ పరిధిలోని ఏసీపీ (అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్) కార్యాలయాల్లో సంబంధిత పత్రాలతో దరఖాస్తు చేసుకొని, అనుమతి పొందాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఓ ప్రకటనలో తెలిపారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసే బాణసంచా దుకాణాలలో వ్యాపారులు నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. పోలీస్ శాఖ, నగర పాలక శాఖ, అగ్నిమాపక శాఖలు నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే అనుమతితో దుకాణాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ధరఖాస్తుతో పాటు %సాజు%–5 ఫామ్, సెల్ఫ్ అఫిడవిట్ , చలానా రిసీప్ట్,. ఆధార్ కార్డ్ , ఫోటో జతపరచి ఏసీపీ కార్యాలయంలో అందజేయాలి. అనుమతి లేకుండా బాణసంచా నిల్వ చేసినా, తయారు చేసినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఘనంగా కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ జన్మదిన వేడుకలు







కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)– కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.దీనిలో భాగంగా కొత్తగూడెం ఏరియాలోని పి.వి.కే మైన్, వీ.కే ఓ.సి.పి కోల్ మైన్, సత్తుపల్లి లోని జే.వి.ఆర్.ఓ.సి.పి, కిష్టారం ఓ.సి.పి, జే.వి.ఆర్ సి.ఎస్.పి, డిపార్ట్మెంట్స్ ఏరియా వర్క్ షాప్,ఆర్.సి.హెచ్.పి,సివిల్ డిపార్ట్మెంట్, ఏరియా స్టోర్స్, జి.ఎం,ఆఫీస్,యస్ అండ్ పి.సి, కార్పొరేట్ సివిల్ డిపార్ట్మెంట్లలో ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శుల అధ్యక్షతన, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు, సెంట్రల్ కమిటీ మరియు బ్రాంచ్ కమిటీ, ఆర్గనైజర్స్, ఆల్ కమిటీ మెంబర్స్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.అలాగే మైన్స్, ఓ.సి.పి, సత్తుపల్లి జేవిఆర్ఓసిపి, కిష్టారం ఓసిపిలలో, డిపార్ట్మెంట్లలో మొక్కలు నాటారు. అనంతరం అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మైన్స్ ఓ.సి.పి డిపార్ట్మెంట్లలో కేక్ కట్ చేసిహాఅందరూ ఉద్యోగులకు అందించారు.అలాగే పి.వి.కేహా–5 షాఫ్ట్లో క్యాంటీన్ టీ టిఫిన్స్, ఏరియా వర్క్ షాప్ నందు టీ, టిఫిన్స్ ఉద్యోగులందరికీ ఫ్రీగా ఇవ్వడం జరిగింది. యూనియన్ నాయకులు, కార్యకర్తలు ఉద్యోగస్తులందరూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వక్తలు మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్హాబి.జనక్ ప్రసాద్ నాయకత్వంలో వారి అడుగుజాడల్లో నడుస్తూ రజాక్ ఉద్యోగస్తులకు ఏ సమస్య వచ్చినా ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ముందుండి సమస్యలను పరిష్కరిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు.ఉద్యోగులకు ఏ ఆపద వచ్చిన నేనున్నానని ముందుకు వచ్చి సమస్య పరిష్కారం అయ్యేదాకా వదిలిపెట్టని నాయకుడని, ఏ ఎన్నికైన వారు ముందుండి గెలిపించడంలో పెద్దన్న పాత్ర వహిస్తారని, అలుపెరుగని యోధుడు, ఎవరికి అవసరం వచ్చినా నీతి నిజాయితీ నిబద్ధతతో వారు సేవలందిస్తారని తెలియజేశారు. వారికి వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు ఇంకా మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి యూనియన్ నాయకులు చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు, ట్రెజరర్, సెంట్రల్ కమిటీ మెంబర్స్, బ్రాంచ్ కమిటీ మెంబర్స్, ఫిట్ కార్యదర్శిలు, ఆర్గనైజింగ్ సెక్రటరీ, సేఫ్టీ కమిటీ మెంబర్స్, మైన్స్ కమిటీ మెంబర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్, ఆల్ కమిటీ మెంబర్స్,డిఎల్ఆర్ కార్మికులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగస్తులు, ఆల్ ట్రేడ్ అప్రెంటిస్లు తదితరులు పాల్గొన్నారు.

– కార్పొరేట్ సివిల్ డిపార్ట్మెంట్ లో మహిళలకు చీరలు పంపిణీ

కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ జన్మదినం సందర్భంగా కార్పొరేట్ సివిల్ డిపార్ట్మెంట్లో ఔట్సోర్సింగ్ మహిళా ఉద్యోగులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సివిల్ డిపార్ట్మెంట్ విత్ సెక్రటరీ పివివి సత్యనారాయణ, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కాపు మధు, సోమశేఖర్, మంతెన శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కేకే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం ప్రభుత్వమే అందించాలి.





**డ్రగ్స్ గంజాయి మత్తు పానీయాలను నివారించాలి.**

ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) గుండాల మండల కమిటీ డిమాండ్.

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గుండాల ప్రభుత్వ వైద్యశాల ముందు ధర్నా నిర్వహించి వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ప్రభుత్వ వైద్యులు మనీష్ రెడ్డికి అందజేశారు. అదేవిధంగా గంజాయి, డ్రగ్స్, మత్తు పానీయాలను నివారించాలని గుండాల ఎస్సై సైదా రాహుఫ్కి పలు సమస్యలతో కూడిన విన్నతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పివైఎల్ జిల్లా అధ్యక్షులు పూనెం మంగయ్య, మండల కార్యదర్శి కల్తి సుదర్శన్లు మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలో వర్షాల కారణంగా రోడ్లు బురదమయంగా మారాయని పారిశుధ్యం లోపించి మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ విష జ్వరాలు వస్తున్నాయని తక్షణమే పారిశుధ్య పనులు నిర్వహించి బ్లీచింగు పౌడర్ దోమల మందులు పిచికారి చేయాలని గ్రామాలలో విస్తృతంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా యువత ఉపాధి ఉద్యోగ అవకాశాలు లేక చెడు వ్యసనాలకు గురవుతున్నారని డ్రగ్స్, గంజాయి, మత్తు పానీయాలను నివారించి వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో. ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్ ) మండల అధ్యక్షులు ఊకే శ్రవణ్, మండల నాయకులు. పూనెం కృష్ణ. సమ్మయ్య, నరేష్,సురేష్, ధర్మరాజు, పాపయ్య, శంకర్, మోహన్, రమేష్. ప్రభాకర్, సాంబయ్య, కిరణ్, కార్తిక్, సంపత్. తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీలో పారిశుధ్యం పడకేసినట్లు..

**-ఏజెన్సీలో అధికారుల కంటి చూపు కరువాయే**
**-గ్రామాలలో వీధిలైట్లు లేకపోవడంతో అంధకారం**
**-మర్కోడు పాఠశాల పరిధిలోనే ఇంజక్షన్స్ సెలైన్ బాటిల్స్ డబ్బాలు**
**-కలెక్టర్ సార్.. ఎమ్మెల్యే కరుణిస్తారా!**



ఆళ్లపల్లి సూర్య మేజర్ న్యూస్)–వర్షాకాలం మొదలైంది అంటే పల్లెల్లో పారిశుద్ధ్యం పనులు మాత్రం ఎక్కడ కనిపించిన దాఖలు లేవు. కనీసం పంచాయతీ ట్రాక్టర్లు తడి పొడి చెత్త తీసుకెళ్లడం కోసం డిజిల్ లేక ట్రాక్టర్లు గ్రామాల్లోకి వెళ్లే పరిస్థితి లేదు. వీటికి భిన్నంగా ఆళ్ళపల్లి మండల కేంద్రంలోని మర్కోడు గ్రామపంచాయతీ తో పాటు పలు గ్రామాల్లో కొద్ది నెలల నుండి పంచాయతి ట్రాక్టర్లకు డీజిల్ లేక పారిశుద్ధ్యం గ్రామాలలో పడకేసినట్లు ఆ గ్రామస్తులే తెలపడం గమనార్హం. ఇప్పటికే వర్షాలు కరుణించడంతో పలు పంచాయతీలు మొత్తం దోమల స్వర విహారంతో నిండిపోతుంది. అంతట అధ్వానమే మండల పరిధిలోని కొన్ని పంచాయతీలో రహదారుల సంగతి దేవుడికెరుగు. అరకొరగా ఉన్న సిసి రోడ్లు డ్రైనేజీ కాలువలను కాపాడడంలో మాత్రం పంచాయతీని మొదలుకొని మండల అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. దీనికి నిదర్శనమే పారిశుద్ధ్యలోపం నిధులు లేక ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా పంచాయతీలు దర్శనమిస్తున్నాయి. అధికారుల పాలన ఏమాయే ముగిసిన ప్రజాప్రతినిధుల పాలన కాస్తో కూస్తే మెరుగ్గా ఉన్న వారి పాలన ముగిసి అధికారుల చేతికి వచ్చేవరకు వారు మాత్రం చేతులు దులుపుకుంటున్నారు. కనీసం దసరా పండుగను పురస్కరించుకుని గ్రామాలలో వీధిలైట్లు లేకపోవడం అంధకారంలో గ్రామాలు దర్శనమిస్తున్నాయి. పేరుకే అధికారుల పాలన కానీ ఇప్పటికీ కొన్ని పంచాయతీలకు ప్రత్యేక అధికారి ఎవరో అనేది ప్రజలకు తెలియని పరిస్థితి. పారిశుద్ధ్యం పై పట్టించుకోవాల్సిన అధికారులు వారి పట్టింపు కరువుతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా నడుస్తుంది. ప్రభుత్వ ఆదేశాలు బేఖాతర్ పారిశుద్ధ్యం ఎప్పటికప్పుడు పట్టించుకోని పల్లె ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వ ఆదేశాలను ఆళ్లపల్లి మండల అధికారులు బెఖాతర్ చేస్తున్నారు. ఏజెన్సీలో పారిశుద్ధంపై హెల్త్ పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ఉన్న లేనట్లుగా వ్యవహరించడం గమనార్హం. ఫ్రైడే లు... డ్రైడేలు ఏమాయే ప్రతివారం ఫ్రైడే డ్రైడే లు నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఉన్నతాధికారుల ఆదేశాలు ఉన్న ఆళ్లపల్లి మండల కేంద్రంలో పాటు మండల పరిధిలోని ఉన్న గ్రామాలలో మాత్రం కనుమరుగుతున్నాయి. అధికారులు చుట్టపు చూపుగా గ్రామాల వెంట వచ్చి ఫోటోలు దిగి మొక్కుబడి చూపులతో వెళ్తున్నారని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ సార్, ఎమ్మెల్యే కరుణిస్తారా! పారిశుధ్యం పడకేసిన ఆళ్లపల్లి మండలంలోని పంచాయతీలపై కలెక్టర్ సార్ కరుణిస్తేనే సమస్యలు బాగుపడతాయని ఆయా గ్రామల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు ఐదు, ఆరు నెలల నుంచి జీతాలు లేక లబోదిబోమంటూ జీవనం గడుపుతున్నారు. దీనికి భిన్నంగా గ్రామాలలో పారిశుద్ధ్యం పడకేసినట్లు కనబడుతుంది.



# వారోత్సవాల నేపథ్యంలో ముమ్మరంగా వాహన తనిఖీలు..

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో సంపత్ నగర్, పాతర్ల గడ్డలో పోలీసులు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ చేశారు. మంగళవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో బోడు ఎస్ఐ పి. శ్రీనివాస్ రెడ్డి బృందితో కలిసి ముమ్మరం గా వాహన తనిఖీలు చేస్తూ చుట్టు పక్కల ఉన్న ప్రాంతాలను జల్లెడ పట్టారు.రహదారిపై వస్తున్న ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి, వాహనదారుల లైసెన్సులను పరిశీలించారు. వాహనదారుడు బయటకు వచ్చేటప్పుడు తమ వాహనంకు సంబందించిన ధ్రువపత్రాలను వెంట తీసుకోని రావాలని వాహనదారులకు పోలీసులు సూచించారు. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను ఆపి వారి వివరాలను అడిగి తెలుసుకొని ఆధార్ కార్డు,వాహన పత్రాలు పరిశీలించారు. ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# అభివృద్ధి - సంక్షేమం మార్గంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం

**-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**
**-రెండవ విడత ఇందిరమ్మ ఇంటి పట్టాల పంపిణీ**



కరకగూడెం,సూర్య (మేజర్‌న్యూస్)-తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల చేత ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ప్రతి వర్గానికి సంక్షేమం, అభివృద్ధి అందించడానికి కృషి చేస్తుందని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల పత్రాలను అయన మంగళవారం పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ లక్ష్యం కేవలం అధికారంలో ఉండటం కాదని, ప్రజల జీవిత ప్రమాణాలను మెరుగుపరచడం ధ్యేయంగా పని చేస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అందుకోసం అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు.ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం రైతు రుణమాఫీ, కింటాకు రూ 500ల బోనస్, ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా, ఉచిత విద్యుత్, మహిళలకు చేయూతగా ఉచిత బస్సు ప్రయాణం, రూ 500లకే గ్యాస్ సిలిండర్, స్వయం సహాయక సంఘాలకు రుణాలు, ఉచితంగా మెరుగైన విద్య, వృద్ధాప్య, విధవ వికలాంగుల పెన్షన్లు, నిరుద్యోగులకు ఉద్యోగాలు, పేదలకు సన్న బియ్యం, మొదలైనవి వంటి సంక్షేమ పథకాలు ప్రజల కోసం అమలు చేశారన్నారు.ఈ పథకాలతో పాటు అభివృద్ధి పనులు,మౌలిక వసతులు కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం నడిపిస్తున్న కృషి ప్రతి గ్రామానికి ప్రతి ఇంటికి చేరుతుందని ఆయన పేర్కొన్నారు.అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పినపాక నియోజకవర్గం లోని కరకగూడెం మండల అభివృద్ధి కోసం సుమారు రూ 12 కోట్ల నిధులు మంజూరు చేసి బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, బ్రిడ్జిలు, బిల్డింగ్ లకు శంకుస్థాపన చేయనున్నాన్నట్లు తెలిపారు.

ప్రజల ఆశయాల నెరవేర్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తూ, సమానత్వం సామాజిక న్యాయం పేదల సంక్షేమం ఇవే కాంగ్రెస్ పార్టీ పాలనకు పునాది అని మరొకసారి తెలియజేశారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి విశ్వాసం చూపి గెలిపిస్తే గ్రామాలు - పట్టణాలు మరింత అభివృద్ధి దిశగా పయనిస్తాయని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, సీనియర్, యువజన తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు నికర లాభాల నుండి 34% ఇవ్వాలి

**-టిబిజికేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ**
**- అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలో నల్ల బ్యాడ్జీలతో నిరసన**




కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- కార్మికులకు ఇవ్వాల్సిన న్యాయమైన నికర లాభం నుండి 34% ఇవ్వాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ ఆధ్వర్యంలో అన్ని మైన్స్ డిపార్ట్మెంట్లలో నల్ల బ్యాడ్జీలతో మంగళవారం నిరసన తెలిపారు.దీనిలో భాగంగా వికేసిఎం పివికె 5 షాఫ్ట్, ఎస్ ఎన్ పిసి, ఆర్‌సిహెచ్‌పి, కిష్టారం ఓసి జేవిఆర్ఓసి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేసారు. అనంతరం కృష్ణ మాట్లాడారు. తెలంగాణ కార్మికులకు ఇచ్చే లాభాల్లో 75% పైగా కోత విధించారని ఆగ్రహం వ్యక్తం చేసారు.మొత్తం రూ. 6394 కోట్ల లాభాలు గడిస్తే, కేవలం రూ 2360 కోట్లలో 34% ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. సింగరేణి కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ద్రోహమే చేసిందని, నమ్మి ఓటేసినందుకు సింగరేణి కార్మికులను నయ వంచన చేసిందని మండిపడ్డారు. నికర లాభాల్లో కోట్లలో 34% ను కార్మికులకు బోనస్ గా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే చేతలు గడప దాటవనే విషయం సింగరేణి కార్మికుల విషయంలో మరోసారి రుజువైందన్నారు.దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తీపి కబురు బదులు చేదు కబురు చెప్పి పంచాల్సిన వాటాను తగ్గించి, శాతాలు పెంచి సింగరేణి కార్మికులను దారుణంగా మోసము చేశారని ఆరోపించారు.లాభాల వాటలో నికర లాభం నుండి సుమారు 75% కోత విధిస్తూ కార్మికులకు చేసిన అన్యాయాన్ని తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.గతేడాది సింగరేణి భవిష్యత్ ప్రణాళిక కోసమని పక్కన రూ.2,289 కోట్లు ఏమయ్యాయో తెలియని పరిస్థితి నెలకొందని, ఇప్పుడు రూ 4034 కోట్ల సింగరేణి సొమ్ముకు ఎసరు పెట్టారని ఆరోపించారు. గత సంవత్సరం 33% ఇవ్వగా మిగిలిన 67% ఈ సంవత్సరం ఇస్తానన్న 34 శాతం మిగిలిన 66% తో ఏ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు చెప్పాలని డిమాండ్ చేసారు.కార్మికులు చేసిన కష్టానికి, ఫలితం ఇవ్వకపోవడం దారుణమన్నారు.కెసిఆర్ మార్గనిర్దేశనంలో తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి సింగరేణి సంస్థ లాభాల్లో దూసుకు పోయిందని గుర్తు చేసారు.కార్మికుల కష్టానికి గుర్తింపుగా ఆర్జించిన నికర లాభాల నుంచి కార్మికులకు ప్రతి ఏడాది వాటాను పెంచుతూ వచ్చారు.సమైక్య రాష్ట్రంలో 1998-99 నుంచి 2010-11 వరకు సింగరేణి లాభాల్లో కార్మికులకు ఇచ్చిన వాటా కేవలం 11నుండి 16 శాతమే. అప్పుడున్న ప్రభుత్వాలు యూనియన్లు 12 సంవత్సరాల లో 6% మాత్రమే పెంచడం జరిగింది. కానీ టీబీజీకేఎస్ వచ్చిన తర్వాత తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 16% నుండి 32 శాతం వరకు పెంచడం జరిగింది 10 సంవత్సరాలలో 16% పెంచడం జరిగింది.కానీ ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం నికర లాభం నుండి సింగరేణి సంస్థ అభివృద్ధి గాని దాదాపు నాలుగు వేల కోట్లు పక్కన పెట్టడం జరిగిందని, కార్మికులకు ఇస్తున్న 34% ఇవ్వగా మిగిలిన 66% సింగరేణి సంస్థ అభివృద్ధికే కదా అని ప్రశ్నించారు. స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమం వెంట నడిచిన సింగరేణి కార్మికుల కష్టాలను



దృష్టిలో పెట్టుకుని సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలు ఇచ్చారని.2022-23లో కార్మికులకు సంస్థ లాభాల్లో ఏకంగా 32 శాతం వాటాను ప్రకటించి కార్మికుల కష్టానికి గుర్తింపు, గౌరవం ఇచ్చారన్నారు.లాభాల వాటాను 16 శాతం ఉన్నదానిని 32 శాతం వరకు పెంచిన ఘనత తెలంగాణ కేసీఆర్ కే దక్కుతుందన్నారు.సమైక్య రాష్ట్రంలో కార్మికులకు జరిగిన అన్యాయం కంటే తీవ్ర అన్యాయం కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని, బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతి ఏటా కార్మికులకు చెల్లించినట్లుగానే లాభాల్లో వాటా చెల్లించాలని, నికర లాభం లో 34% బోనస్ గా ప్రకటించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య,సెంట్రల్ కమిటీ మెంబర్ కాగితం విజయకుమార్, ఫిట్ సెక్రటరీ కుమార్ రాజ్ కుమార్, అశోక్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, విద్యాసాగర్, రాజేష్, అనుదీప్, రాజేశ్వరరావు, తిరుపతయ్య, పిచ్చయ్య, తదితర కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# మోటార్ బైక్ ను ఢీ కొట్టిన ట్రాక్టర్



**-ప్రైవేట్ ఎలక్ట్రిషన్ మృతి**

చంద్రుగొండ,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని అన్నారం తండా గ్రామంలో మోటార్ బైక్ ను ట్రాక్టర్ ఢీ కొట్టిన సంఘటన సోమవారం జరిగింది.స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గానుగపాడు గ్రామానికి చెందిన మొగిలిపువ్వు నాగరాజు (44) ప్రైవేట్ ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం సుమారు ఒంటిగంట సమయంలో తన మోటార్ బైక్ పై కొత్తగూడెం వెళ్లి కరెంటు సామాన్లు కొనుక్కొని తిరిగి ఇంటికి వస్తుండగా అన్నారం తండా గ్రామంలో గుడి దాటిన తర్వాత సాయంత్రం ఐదున్నర గంటల సమయంలో ట్రాక్టర్ ఢీకొనడం వలన మృతి చెందారని తెలిపారు.

# సాయి అడ్వాన్స్డ్ డెంటల్ కేర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- దంతరోగులకు ఉచితదంత వైద్యశిబిరాన్ని శ్రీసాయి అడ్వాన్స్డ్ డెంటల్ కేర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని ఆంబజార్ సెంటర్లో శ్రీసాయి అడ్వాన్స్డ్ డెంటల్ కేర్ ఆసుపత్రి ఐదు సంవత్సరాలు విజయవంతంగా పూర్తిచేసుకుని ఆరవ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా దంత వైద్యురాలు డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ రూట్ కెనాల్, లేజర్ ట్రీట్మెంట్ ,ఇన్ ప్లాంట్స్, ఫిక్స్డ్ టీత్ , దవడ ఎముకులకు సంబంధించిన సర్జరీలు తదితర చికిత్సలు అందించబడతాయన్నారు. గతఐదు సంవత్సరాలుగా ఇల్లందులో విజయవంతంగా డెంటల్ కేర్ నిర్వహిస్తున్నామన్నారు. గత 15 సంవత్సరాలుగా తనకు దంత వైద్యవిభాగంలో అనుభవం ఉందని అనేక పరీక్షలు నిర్వహించి రోగులకు సేవలు అందిస్తూ వస్తున్నామన్నారు. ఫీజు కూడా రోగులకు అందుబాటులో ఉందని ఈఅవకాశాన్ని ఇల్లందు, పరిసర ప్రాంతాల దంతరోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రేయ, లేఖన, డాక్టర్ రవి, హరికృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పెద్దమ్మగుడిలో వైభవంగా 2వ రోజు అమ్మవారి దసరా ఉత్సవాలు

**– శ్రీ మంగళగౌరీదేవి అలంకారములో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు**






పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– మండల పరిధిలోని కేశవాపురం– జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి) నందు ఈ నెల 22 న ప్రారంభమైన శ్రీ దేవి శరన్నవరాత్సవాలలో భాగంగా 2వ రోజున ఋత్వికులు, దేవస్థాన అర్చకులచే ఉదయం ప్రాతః కాలార్చన, శ్రీలక్ష్మీగణపతి అనుష్టానములు, వేదపారాయణ, నవగ్రహజపములు, శ్రీ సూక్త మన్య సూక్తపారాయణములు, సప్తశతి పారాయణము, శ్రీచక్రార్చన, సూర్య నమస్కారములు, మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకము, రుద్ర హెూమం నిర్వహించబడినవి. ఉదయం "కుంకుమపూజ, శ్రీ ఆంజనేయస్వామివారికి పంచామృతాభిషేకం", మధ్యాహ్నం"చండీహెూమం", "లక్షకుంకుమార్చన" కార్యక్రమమం నిర్వహించబడినవి. ఇట్టి కార్యక్రమాలలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి, దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, అడుసుమిల్లి సాయిబాబా, పెండ్లి రామిరెడ్డి, సందుపట్ల రమ్య, ధర్మరాజుల నాగేశ్వరరావు, చెవుగాని పాపారావు, చెరుకూరి శేఖర్ బాబు, దుగ్గిరాల సుధాకర్, శనిగారపు శ్రీనివాసరావు, భూక్యా గిరిప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయనైనది. అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. 2వ రోజు అమ్మవారు భక్తులకు "శ్రీ మంగళగౌరీ దేవి" అలంకరణలో దర్శనమిచ్చారు. సాయంత్రం నీరాజన మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ అనంతరం రాత్రి 8–00 గంటలకు 2వ రోజు ఎ. తిరుపతి, ఎటపాక వారిచే, డి.ఎ.వి. స్కూల్, పాల్వంచ విద్యార్థులచే నృత్య ప్రదర్శన నిర్వహించబదినది. బుధవారము ఉదయం 10.00 గంటలకు "కార్యసిద్ధి గణవతి పూజ"తో పాటు 3 వ రోజు అమ్మవారు "శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారము"లో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

# ఘనంగా దుర్గాదేవి శరన్నవరాత్రుల వేడుకలు

**–2వ రోజు శ్రీశ్రీశ్రీ గాయత్రీ దేవి అవతారంలో అమ్మవారు**



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)–మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో దుర్గాదేవి శరన్నవరాత్రుల వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం అమ్మవారు శ్రీశ్రీశ్రీ గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. దీనిలో భాగంగా మెయిన్ హాస్పిటల్ ఏరియాలోని ఎండీ క్యాటర్స్ లో ప్రత్యేక మండపంలో ప్రతిష్ఠించిన దుర్గాదేవి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## 15వ వార్డు అంగన్వాడి కేంద్రంలో ఘనంగా పోషణ మాస కార్యక్రమం

ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్న్యూస్)–ఇల్లందు పట్టణంలోనీ 15వ వార్డు వెంగళరావు కాలనీ అంగన్వాడి సెంటర్ లో పోషణ మాసం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐసిడిఎస్ సిడిపిఓ అరుణకుమారి ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఒక్క మహత్తరమైన కార్యక్రమాన్ని ప్రతి అంగన్వాడి సెంటర్లో నిర్వహిస్తు తల్లి పిల్లల ఆరోగ్య పట్ల జాగ్రత్త వహించి మంచి పోషకారాలు తీసుకోవాలని బోధించారు.అదేవిధంగా ఇలాంటి కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి సెంటర్ లో నిర్వహిస్తామని తెలియజేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఈ డాక్టర్ రూపేష్ కుమార్ ఎండి,డాక్టర్ అరుణకుమారి, ఏసి డిపిఓ అర్చన,సూపర్వైజర్ రోహిణి, అంగన్వాడి టీచర్ అక్కిరాజు శారద,అంగన్వాడి ఆయా రాగం రజిత, ఆర్.బి.ఎస్.కె టీంతోపాటు వార్డు ప్రజలు మహిళలు కిశోర బాలికలు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా ముద్దపప్పు బతుకమ్మ వేడుకలు





## పాల్గొన్న అదనపు కలెక్టర్, శిక్షణ కలెక్టర్

కొత్తగూడెంఆర్సి, సూర్య (మేజర్న్యూస్)–దసరా సంబరాల్లో భాగంగా మూడవ రోజు జరుపుకునే ముద్దపప్పు బతుకమ్మ వేడుకలను జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, శిక్షణ కలెక్టర్ సౌరభ్ శర్మ హాజరై, మహిళా ఉద్యోగులతో కలిసి భక్తిశ్రద్ధలతో బతుకమ్మ పూజలో పాల్గొని ఆడి, పాడారు. సంప్రదాయం ప్రకారం చామంతి, మందార, సీతమ్మజడ, రామబాణం వంటి పూలతో మూడంతరాలలో బతుకమ్మను నిర్మించి, తామర పాత్రల్లో కళాత్మకంగా అలంకరించడం జరిగింది.మహిళా ఉద్యోగులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పూలతో బతుకమ్మను అందంగా అలంకరించడమే కాకుండా భక్తి భావంతో నృత్యాలు, ఆడిపాడుతూ సాంప్రదాయ పద్ధతిలో పూజలు చేశారు. తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీకగా జానపద గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో కార్యక్రమం మరింత రసవత్తరంగా సాగింది.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక అని అన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం వల్ల సాంఘిక ఐక్యత బలపడుతుందని పేర్కొన్నారు. అలాగే ముద్దపప్పు బతుకమ్మ సమర్పణ ఆరోగ్యం, ఐశ్వర్యం, కుటుంబ శ్రేయస్సుకు దోహదం చేస్తుందనే విశ్వాసాన్ని అన్నారు.శిక్షణ కలెక్టర్ సౌరభ్ శర్మ మాట్లాడుతూ ఇటువంటి పండుగలు ఉద్యోగుల మధ్య సఖ్యత, సామరస్య వాతావరణాన్ని పెంచుతాయని, కార్యాలయ వాతావరణంలో ఉత్సాహాన్ని నింపుతాయన్నారు.ఈ వేడుకల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనీనా, వైద్య శాఖ సిబ్బంది, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా విజృంభిస్తున్న విష జ్వరాలు

**–గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి**

**– చాంద్ పాషా డిమాండ్**

జూలూరుపాడు,సూర్య(మేజర్న్యూస్)– జూలూరుపాడు మండల వ్యాప్తంగా గ్రామాల్లో విష జ్వరాలు,సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నాయని ఏఐవైఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ కె చాంద్ పాషా పేర్కొన్నారు. వైద్య అధికారులు జ్వరాలను అరికట్టేందుకు తక్షణమే మండలంలోని గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం అందించాలని చాంద్ పాషా డిమాండ్ చేసారు.తీవ్ర వర్షాలకు తేమవల్ల గ్రామాల్లో విష జ్వరాలు డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ విజృంభించి ప్రజలు మంచాన పడుతున్నారని పేర్కొన్నారు.సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. మండల వైద్య అధికారులు గ్రామాల్లో శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యాన్ని అందివ్వాలని చాంద్పాషా డిమాండ్ చేసారు.ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వసతులు కల్పించి పేద ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని కోరారు. జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఖాళీగా పోస్టులను భర్తీ చేయాలని, రక్త పరీక్షా కేంద్రంలో అదనపు సిబ్బందిని నియమించాలని అయన డిమాండ్ చేసారు.

# నూతన ఎస్ఐకి శాలువాతో సన్మానం

టేకులపల్లి, సూర్య(మేజర్న్యూస్)– టేకులపల్లి మండలంలోని బోడు పోలీస్ స్టేషన్లో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ.పి.శ్రీనివాస్ రెడ్డి, కామేపల్లి పోలీస్ స్టేషన్కు బదిలీ పై వెళ్లిన ఎస్ఐ. శ్రీకాంత్లను టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షులు నెలవెల్లి నరసింహారావు, ఉప అధ్యక్షులు, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి అరవ వెంకటేష్లు శాలువాలతో మంగళవారం సన్మానించారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బచ్చలకూరి మనోజ్

### -రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సన్నీ ప్రసాద్
### -రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**




నేలకొండపల్లి సమీపంలోని కొరటేను మూలమలుపు వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. కొరట్లగూడెం గ్రామానికి చెందిన బచ్చులకూరి మనోజ్ (18), సన్నీ ప్రసాద్ (17) ద్విచక్ర వాహనంపై నేలకొండపల్లి నుండి స్వగ్రామమైన కొట్లగూడెం కు ద్విచక్ర వాహనం పై వెళుతుండగా మార్గమధ్యం లో గల కొరటేను మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న మరొక ద్విచక్ర వాహనం బలంగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది.మృతి చెందిన ఇద్దరు యువకుల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నేలకొండపల్లి పోలీసులు స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు .స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా హెచ్ఎంటివి నిర్వహించిన మెగా బతుకమ్మ సంబరాలు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
హెచ్ఎంటీవీ వారు నిర్వహించిన మెగా బతుకమ్మ సంబరాల ఈవెంట్ లో సామాజిక సేవ కు గాను ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డి మరియు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పూనకొల్లు నీరజ చేతుల మీదుగా సన్మానం అందుకున్న ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దంపతులు.

## నేడు తెలంగాణ నాల్గవ తరగతి మహిళా ఉద్యోగుల ఆద్వర్యంలో బతుకమ్మ వేడుకలు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
నేడు తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం, జిల్లా శాఖ ఖమ్మం మహిళా ఉద్యోగుల ఆధ్వర్యములో బతుకమ్మ పండుగ ఉత్సావాలలో భాగముగా "బతుకమ్మ వేడుకలు " తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యాలయం, ఇందిరానగర్ కాలనీ, ఖమ్మం నందు ఏర్పాటు చేయడం జరిగిందనీ సంఘం జిల్లా అధ్యక్షులు గు గుగులోతు బిక్కు, ప్రధాన కార్యదర్శి కంపాటి వెంకట రమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం లోని అన్ని శాఖలలో పని చేయుచున్న మహిళా నాల్గవ తరగతి ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలనీ కోరారు.,నగర శాఖ కార్యవర్గం, జిల్లాశాఖ కార్యవర్గం అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు డిపార్టుమెంటు యూనిట్ కార్యవర్గ సభ్యులు అందరు హాజరు కావలసినది కోరారు.మహిళా విభాగము పి.అంజమ్మ, గిరిజ కుమారి, మాధవి, సీత, వీరమణి, వి.జాన్సీ, సిహెచ్. ఇందిరా, వి.ఉమాదేవి, విజయకుమారి, వి.వనజ, వరలక్ష్మి, మేరి, కరుణ, సక్కుబాయి, భాగ్యలక్ష్మి, అరుణ, మమత, వి.పుష్ప, వి.సునీత, జి.నాగమణి, జయనాభి, మోదినాబి, లలిత

## కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కు వినతి పత్రం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కీసరలోని ఒక భూమికి సంబంధించిన సమస్యను తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం , సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి , తెలంగాణ ప్రదేశ్ యూత్ కాంగ్రెస్ స్టేట్ ప్రెసిడెంట్ జక్కిడి శివ చరణ్ రెడ్డి ల పై బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తప్పుడు ఆరోపణలు సృష్టించి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో ప్రజలను తప్పుదారి పట్టించి గందరగోళాన్ని గురిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కు కమిషనర్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు బోదేపూడి రాజా వినతి పత్రం ఇచ్చారు . అనంతరం యూత్ కాంగ్రెస్ జరిగిన సమావేశంలో బోదేపూడి రాజా మాట్లాడుతూ నేరుగా శీనన్నను , శివ చరణ్ అన్నను ఎదుర్కోలేక ఒక ఎన్నారై మహిళలను అడ్డం పెట్టుకుని ఇలాంటి పనులకు పాల్పడుతున్నారని , ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ ను వారవ లేకుండా బురద చల్లని చూస్తున్నారు . దీనిని ఎవరు నమ్మొద్దు . బిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాల పరిపాలనలో ఏ పేదవాడికి న్యాయం జరగలేదు , ఇల్లు లేని పేద వాళ్ళకి ఇంద్రమ్మ ఇల్లు లు ఇవ్వడం సాధ్యమైనది కాంగ్రెస్ ప్రభుత్వానిదే . శీనన్న ఆనడే చెప్పాడు



ఎన్నికల ముందు పదికి పది సీట్లు గెలుచుకుంటామని , అలాగే అసెంబ్లీ గేట్లు కూడా తాకనీయనని ఆ మాటను నిలబెట్టుకున్నాడు . మళ్లీ అలాంటి పరిస్థితులు తెచ్చుకోకండి . ఖబదర్ మీకు దమ్ము ధైర్యం ఉంటే స్థానిక ఎన్నికల్లో ఎదురుకొని చూడండి . శత్రుత్వాన్ని ప్రోత్సహించే విధంగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే సహించేదే లేదని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ డిస్టిక్ జనరల్ సెక్రెటరీ క్రాంతి కుమార్ , కార్యకర్తలు రామకృష్ణ , వెంకటేష్ , కార్తీక్ , మనోజ్ , కిషన్ తదితరు పాల్గొన్నారు .

## శ్రీ వారాహి మిల్లెట్స్ మార్ట్ ను ప్రారంభించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ రావు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



మమత రోడ్డు నందు వజ్రా ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో శ్రీ వారాహి మిల్లెట్స్ మార్ట్ ను భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ రావు ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాన్ని దృష్ట్యా వజ్రా ఎలక్ట్రానిక్స్ వారు ప్రజలకు నాణ్యమైన చిరుధాన్యాల అందించడమే లక్ష్యంగా ఈ స్టోర్ ను ఏర్పాటు చేశారని అన్నారు . ఈ స్టోర్లో మిల్లెట్స్ ఇంట్లో ఉండే పిల్లల నుంచి పెద్దలకు ఎంతో ఉపయోగపడే ఆరోగ్యకరమైన చిరుధాన్యాలు ఉంటాయని కావున పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు . చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మంచిదని వీటి వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని సమాజానికి ఆరోగ్య భద్రతతో పాటు రైతుకు ఆర్థిక భద్రత అందించిన వాళ్ళం అవుతామని అన్నారు . ఈ కార్యక్రమంలో స్థానిక 11వ డివిజన్ కార్పొరేటర్ సరిపుడి రమాదేవి సతీష్ , ప్రోపరేటర్స్ సముద్రం యల్లేశ్వరరావు , నందిగామ వీర బ్రహ్మాచారి , 39వ డివిజన్ కార్పొరేటర్ మాడూరి ప్రసాద్ , ధనాల ప్రసాద్ , వీరవెల్లి రాజేష్ , గడిల నరేష్ , ఆకారపు శ్రీనివాస్ అలాగే స్థానిక నాయకులు పాల్గొనడం జరిగింది .

## అట్టహాసంగా అటుకుల బతుకమ్మ వేడుకలు



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
ఖమ్మం నగరంలో 56వ డివిజన్ విజయనగర్ కాలనీ శ్రీ షిరిడి సాయి బాబా మందిర ప్రాంగణంలో అటుకుల బతుకమ్మ వేడుకలను అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు . స్థానిక మహిళలు , చిన్నారులు ఉత్సాహంగా బతుకమ్మ ఆటలు , కోలాటాలు ఆడుకోవడం జరిగింది . అనంతరం ప్రసాద వితరణ , బతుకమ్మ నిమజ్జనం కార్యక్రమం జరిగాయి . ఈ కార్యక్రమంలో డివిజన్ పెద్దలు , మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

## మేయర్, కమిషనర్ను కలిసిన ఏఐటియుసి నాయకులు

**ఖమ్మం సూర్య అర్బన్ న్యూస్ :**



ఖమ్మం కార్పోరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య లను ఏఐటియుసి నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాప్ అండ్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) మహాసభలలో నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బుర్రి ఉపేందర్, నక్కెరకంటి కృష్ణ లు మంగళవారం కార్పోరేషన్ కార్యాలయంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాదె లక్ష్మి నారాయణ, తోట రామాంజనేయులు తో కలిసి మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య లను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను మేయర్, కమిషనర్ కు పరిచయం చేశారు. నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ కార్మికుల -సమస్యలను పరిష్కరించాలని ఈ సందర్భంగా మేయర్, కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఐ.వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి తాటి నాగరాజు, కోశాధికారి గుండ్ల మహేష్, జిల్లా సమితి సభ్యురాలు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## టెన్ టైమ్స్ లఘు చిత్రానికి నాలుగు అవార్డులు

**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**




విజయవాడలో తెలుగు షార్ట్ ఫిలిం అసోసియేషన్ వారు నిర్వహించిన 2025 జాతీయస్థాయి తెలుగు షార్ట్ ఫిలిం పోటీలలో మన ఖమ్మం జిల్లా వాసి రామడుగు వసంత్ దర్శకత్వం వహించిన టెన్ టైమ్స్ లఘు చిత్రానికి నాలుగు అవార్డులు లభించాయి. ఉత్తమ ఎడిటర్, ఉత్తమ సంగీత దర్శకుడు, ఉత్తమ నటి, టాప్ 15 చిత్రాల కేటగిరీలో ఒకటి చొప్పున ఈ అవార్డులు లభించాయి. ప్రముఖ సినిమా దర్శకులు శ్రీ వి.ఎన్. ఆదిత్య న్యాయ నిర్ణేతగా వ్యవహరించగా ప్రముఖ సినీ దర్శకులు శ్రీ వీరశంకర్, శ్రీ రామ్ భీమన విజేతలకు బహుమతులను అందజేశారు.అలనాడు సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో మాటలు లేకుండా నిర్మించిన పుష్పక విమానం సినిమాను టెన్ టైమ్స్ లఘుచిత్రం తలపింప జేసిందని వి.ఎన్.ఆదిత్య కొనియాడారు. తెలుగు షార్ట్ ఫిలిం అసోసియేషన్ సభ్యులు బి.కె.ఎస్.ఎస్.ప్రసాద్, డి.వి.రాజు, అశోక్ మరియు ఇందులో ముఖ్య పాత్ర ధరించిన ప్రముఖ నటుడు బాలాజీ అభినందించారు. విజేతలకు కళారత్న మల్లం రమేష్, మేళ్లచెర్వు వెంకటేశ్వర్లు, మొగిలి గుణకర్,%ఎ.జ%.చారీ శుభాకాంక్షలు తెలిపారు.

# సాయిబాబా మందిరంలో వెండి బతుకమ్మతో కోలాహలంగా ఆటపాట

## -చిన్నారులు కోలాట నృత్యాలు,-లక్కీ డీప్ ద్వారా బహుమతులు

వైరా సూర్య ఆర్సి ః-

వైరా శ్రీ షిరిడి సాయిబాబా మందిర కమిటీ ఆధ్వర్యంలో ప్రాంగణంలో వెండి బతుకమ్మతో కోలాహాలంగా బతుకమ్మ ఆట పాటలు నిర్వహిస్తున్నారు. దసరా నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా మందిరాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు ప్రతిరోజు ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు గో పూజలు సాయంత్రం బతుకమ్మ ఆట పాటలు నిర్వహిస్తున్నారు. సాయిబాబా మందిరంలో బతుకమ్మ తీసుకొచ్చిన మహిళలకు ఉత్తమ అలంకార బహుమతులు ఇస్తున్నారు బతుకమ్మ రెండో రోజు చిన్నారులు కోలాటాలతో నృత్యాలు చేసి సంబరంగా ఆడి పాడారు చిన్నారుల బతుకమ్మ పాటలతో కోలాటాలతో మందిర ప్రాంగణం మారుమోగింది. అమ్మవారిని దర్శించుకున్న మహిళలకు లక్కీ డీప్ ద్వారా బహుమతులు అందిస్తున్నారు బతుకమ్మ ఆటపాట కోలాట ఏర్పాట్లను ఐదవ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత రంగ వాసవి పర్యవేక్షిస్తున్నారు. శ్రీ కోదండ రామాలయంలో బతుకమ్మ ఆటపాట ఏర్పాట్లను నూకల అన్నపూర్ణ గజ్జలమణి వైరా గాంధీ చౌక్ లో కొప్పురావు ఝాన్సీ ఏర్పాట్లు చూస్తున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు గో పూజలను బ్రహ్మశ్రీ రంగు పట్ల ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. మందిరంలో శ్రీ లలిత విష్ణు సహస్రనామపారాయణం మహిళలచే నిర్వహిస్తున్నారు సాయిబాబా మందిర కమిటీ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఆశ్విజయశుద్ధ విదియనాడు అర్చకులు ప్రసాద్ శర్మ శ్రీ గాయత్రి అమ్మవారిని



అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. లక్కీ డీప్ ద్వారా బహుమతులు అందించిన అనంతరం మాదినేని సునీత మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వెండి బతుకమ్మతో బతుకమ్మ ఆటపాట నిర్వహిస్తున్నామని అందరి దేవుళ్లను పూలతో పూజించటం మనం చూస్తాం అని తెలంగాణలో మాత్రం పూలను బతుకమ్మగా పూజించడం మన సంస్కృతిలో ఉన్న విశిష్ట సంప్రదాయం అని అన్నారు ప్రపంచంలో అనేక జాతులు ఉన్న ప్రకృతిని ఆరాధించే ఏకైక జాతి తెలంగాణ వాసులే నని అన్నారు. డ్రాలో గెలుపొందిన మహిళలకు బహుమతులను మిద్దె సుబ్బారావు వెంకటరమణ రంగా సింహాద్రి ఝాన్సీ మాదినేని దుర్గాప్రసాద్ సునీత దంపతులు అందించారు భక్తులకు అమ్మవారిని దర్శించుకుని మంత్రపుష్పం అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బొగ్గవరపు సునీత కొదుమూరు భాగ్యలక్ష్మి రాయపూడి రజిని రాయల అన్నపూర్ణ మిట్టపల్లి సుధ మందిర కమిటీ సభ్యులు లగడపాటి బోస్ తల్లప్ప రెడ్డి గోపాల కృష్ణారెడ్డి నల్లమోతు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నూతన అడిషనల్ డీసీపీ (అడ్మిన్) రామానుజంకు శుభాకాంక్షలు

## – ఆర్.పి.వి. సంస్థ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి.

ఖమ్మం సూర్య మేజర్ న్యూస్



ఖమ్మం నూతన అడిషనల్ డీసీపీ (అడ్మిన్,) రామానుజం కు రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ (ఆర్.పి.వి.) ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి ఆధ్వర్యంలో వారి మిత్రబృందంతో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆర్ పి వి సంస్థ నిర్వహిస్తున్న శాంతియుత కార్యక్రమాలను వివరించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆల్ ఇండియా ముస్లిం మైనార్టీ సంస్థ పాలేరు నియోజక వర్గ ఇంచార్జి డాక్టర్ నజీరుద్దీన్, టూ టౌన్ ప్రాంత బాధ్యులు అల్లాబఖష్, నిజాంపేట్ అధ్యక్షులు డాక్టర్ ఖైసర్, మోమినాన్ ప్రాంత గౌరవ సలహాదారులు ఇస్మాయిల్ మోమినాన్ ప్రధాన కార్యదర్శి పాషా, శ్రీనివాసనగర్ అధ్యక్షులు గౌస్ తదితరులున్నారు.

# లకారం ట్యాంక్ బండ్ తరహాలో అభివృద్ధి కి ప్రణాళికలు

## -బౌద్ధక్షేత్రం వద్ద ఇరిగేషన్ అధికారులతో స్పెషల్ ఆఫీసర్ సమీక్ష

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



దక్షిణ భారతదేశంలో కెల్లా అతి పెద్దదైన బౌద్ధక్షేత్రంను అభివృద్ధి చేసే ఒదుకు ప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్.రమేష్ మంగళవారం ఇరిగేషన్ అధికారులతో కలిసి బౌద్ధక్షేత్రం ను సందర్శించారు.బౌద్ధక్షేత్రం ను అనుకుని ఉన్న చెరువు ను పర్యాటక రంగం పరంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు గురించి చర్చించారు.ఖమ్మం లోని లకారం ట్యాంక్ బండ్ తరహాలోనే అభివృద్ధి చేయాలని అందుకు తగ్గట్టుగా పనులపై సమీక్ష జరిపారు.చెరువులో బోటింగ్,వాకింగ్ ట్రాక్,జిమ్ ఏరియా,ప్లాంటేషన్, చిల్డ్రన్ పార్క్ తో పాటు ఇతరత్రా అభివృద్ధి పనుల పై స్పెషల్ ఆఫీసర్ చర్చించారు. పర్యాటకులను ఆకట్టుకునేలా అభివృద్ధి ఇంకా ఏం చేయాలి.అనే విషయాలను సుదీర్ఘంగా చర్చించిన అనంతరం ప్రతిపాధ నలు.సిద్ధం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈఈ.మన్మధరావు, జేఈలు మదీనా,రిత్విక్, సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బీమా చెక్కు అందజేత..

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)




శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ భీమా చెక్కును కంకణాల సునీతకి రూ585500/- చెక్కును ఆమెకు మంగళవారం అందజేశారు. మండల పరిధిలోని సింగరాయి పాలెం గ్రామానికి చెందిన కంకణాల అర్జున్ రావు గత 11 నెలల క్రితం శ్రీరాం లైఫ్ ఇన్సూరెన్స్ బీమా కంపెనీలో రూ32 705 రూపాయల పాలసీని 2024లో తీసుకున్నారు. పాలసీదారుడు ఆకస్మికంగా మృతి చెందటంతో నామినేగా ఉన్న తన భార్య సునీతకు బీమా చెక్కును అందించడం జరిగింది. ఎస్ ఓ రవి డీజీఎం గంగుల సతీష్ కుమార్ చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి వారి సంవత్సర ఆదాయం ప్రకారం 12 రెట్లు బీమా తప్పనిసరిగా ఉండాలని భీమాతోపాటు ప్రతి కుమార్ కుటుంబానికి ఆర్థిక భద్రత ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వయసును బట్టి ప్రీమియం ఉంటుందని లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవాలని ఆయన తెలిపారు.

# కామేపల్లి వైద్యశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

## -తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబం బతుకమ్మ వేడుకలు
## -మండల వైద్య అధికారులు డాక్టర్ చందన డాక్టర్ శిరీష





కామేపల్లి సూర్య మేజర్ న్యూస్

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిరూపంగా పూలను పూజించి దేవతలా చూసుకునే అరుదైన పండగ బతుకమ్మ అని మండల వైద్యాధికారులు డాక్టర్ చందన, డాక్టర్ శిరీష అన్నారు. మంగళవారం కామేపల్లి వైద్య శాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలను వారు ప్రారంభించి మాట్లాడారు. తొమ్మిది రోజులు పాటు జరిగే బల్కం వేడుకల్లో బతుకమ్మ వేడుకల్లో ఆడబిడ్డలందరూ కలిసి తీరక పువ్వులను తీరొక్క పువ్వులను పేర్చి ఆడుకునే పండగ బతుకమ్మని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో పనిచేసే సూపర్వైజర్లు హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఈ ఓ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్లు రాధాకృష్ణ ,లక్ష్మి, స్టాఫ్ నర్స్ పుష్పలత, హెల్త్ అసిస్టెంట్లు తిరుమలయ్య, శ్రీనివాస్, మల్లికార్జున్, ఎల్ టి ఉమామహేశ్వరరావు, ఏఎన్ఎంలు తులసి, అరుణ, రమాదేవి ,వెంకటరమణ, రమణ సెకండ్ ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గుడిపూడి శ్రీనివాసరావుకు ఘన సన్మానం

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):




గత 30 సంవత్సరాలుగా పిఆర్టియు సంఘ సభ్యుడిగా వివిధ మండలాలలో సంఘ అధ్యక్షుడిగా పనిచేసి ప్రస్తుతం ఖమ్మం అర్బన్ మండల అధ్యక్షుడుగా పనిచేస్తున్న గుడిపూడి శ్రీనివాసరావును జిల్లా పిఆర్టియు ఉపాధ్యక్షుడిగా ఎన్నిక చేయటం పట్ల పిఆర్టియు జిల్లా మాజీ అధ్యక్షులు మోత్కూరి మధు, యలమద్ది వెంకటేశ్వర్లు వై.వి ఘనంగా సత్కరించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడిపూడి శ్రీనివాసరావు సంఘానికి సాధారణ సభ్యుడిగా ,వివిధ మండలాల్లో అధ్యక్షుడిగా ,జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎంతో సేవ చేశారని పేర్కొన్నారు .అదేవిధంగా భవిష్యత్తులో మరింత చురుగ్గా పనిచేసి ఉన్నత పదవులు పొందాలని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాయల నరసింహారావు ,జిల్లా ఉపాధ్యక్షులు లింగం సతీష్ ,కామేపల్లి మండలం ప్రధాన కార్యదర్శి తేజవత్ వెంకన్న, రఘునాధపాలెం మండలం అధ్యక్షుడు కేశవరావు ,ఏన్కూరు మండలం అధ్యక్షుడు బత్తుల వెంకటేశ్వర్లు. మోహన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు ఆరు సంవత్సరాల మధ్య పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించటం బ్రెయిన్ డెవలప్మెంట్ జరుగుతుంది..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి 23)మండలంలో నిబాగ్యనగర్ సెక్టార్ పరిదిలో గొల్ల గూడెం అంగన్వాడీ కేంద్రాల పరిదిలో, పోషణ మాసం ఈ సందర్భంగాకాష్టు మెటీరియల్ తో ప్రీస్కూల్ బొమ్మలు తయారుచేసి యాక్టివిటి స్ గురించి 3 -6 సంవత్సరాల పిల్లల బ్రెయిన్ డెవలప్మెంట్ ఎక్కువగా ఉంటుంది.కాబట్టి ఈ వయసులో పిల్లలందరినీ అంగన్ వాడీకి పంపించడం వల్ల ఆటపాటలు ద్వారా వాళ్ళ యొక్క బ్రెయిన్ డెవలప్మెంట్ ఎక్కువగా ఉంటుంది.కాబట్టి అందరు కూడా ప్రతి ఒక్క పిల్లవాడిని పంపించగలరు.ర్యాలీ ప్రతిజ్ఞచేయడం జరిగింది.

ఈకార్యక్రమంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ డిడి మేడం ఆది కర్మ యోగి బియంటి,సూపర్వైజర్ మాలతీ కుమారి గారు అంగన్ వాడి అరుణ రాంబాయి,శ్వేత,ఎనాగలక్ష్మి కవిత కార్యదర్శి గారుఆరోగ్యశాఖ ఏఎన్ఎంఎంఎల్ హెపి ఆశా కార్యకర్త గ్రామస్తులు పాల్గొన్నారు .ఉసిరికాయలపల్లిలో ఆదిసెవా కేంద్రం ప్రారంభించారు.

# జీఎస్టీ భారంతో భారత ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

-సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.

-స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి.

-సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం.

**సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్:-**




మూత పడ్డ చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఉపాధి లేక రోడ్డున పడ్డ అసంఘటిత కార్మికులు ట్రంప్ 50% టారిఫ్ తో పడిపోయిన ఎగుమతులు ప్రజలను మభ్య పెట్టటానికి స్వదేశీ మంత్రాన్ని జపిస్తున్న మోడీ బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ 2017 నుంచి నేటి వరకు జీఎస్టీ ద్వారా 23 లక్షల కోట్లు పేద ప్రజలనుంచి దోపిడీ చేశారని, జీఎస్టీ భారంతో భారత ఆర్థిక వ్యవస్థ విధ్వంసం అయిందని, అభివృద్ధి కుంటుపడిందని, నిరుద్యోగం పెరిగిందని, వస్తువుల ధరలు పెరిగి డిమాండ్ లేక చాలా చిన్న పరిశ్రమలు మూత పడ్డాయని, ఉపాధి లేక అసంఘటిత కార్మికులు రోడ్డున పడ్డారని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. స్థానిక బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో పార్టీ వైరా డివిజన్ కమిటీ సమావేశం దొంతబోయిన నాగేశ్వరరావు అద్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ 2024 -25 ఒక్క సంవత్సరంలోనే మొత్తం జీఎస్టీ 10.6 లక్షల కోట్లు వసూలు చేశారని, పేద ప్రజలు వినియోగించే వస్తువులపై 18 శాతం జీఎస్టీ విధించారని, మొత్తం ఆదాయంలో అత్యధిక భాగం 70 నుంచి 75% పేద ప్రజలు నుంచి వసూలు చేశారని, దీనివలన కోనుగోలు శక్తి తగ్గి పేద ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మరోవైపు రష్యా నుంచి భారత్ చౌకగా చమురు కొనుగోలు చేస్తుందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ విధించిన 50% అధిక టారిఫ్ వలన భారత ఎగుమతులు అమాంతం పడిపోయాయని, మే నెలలో 8.8 బిలియన్ డాలర్లు ఉన్న ఎగుమతులు ఆగస్టు నాటికి 6.7 బిలియన్ డాలర్లకు పరిమితం అయ్యాయని, దీనివలన చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతపడతాయని అన్నారు. దేశంలో 400 మిలియన్లకు పైగా కార్మికుల శ్రమకు పునాది అసంఘటిత రంగమని, పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పిఎల్ఎఫ్) ప్రకారం దేశంలో 90 శాతం కంటే ఎక్కువ మంది శ్రామిక శక్తి అసంఘటిత రంగంలో ఉపాధి పొందుతున్నారని, జిడిపికి 50 శాతం వాటా అసంఘటిత రంగం అందిస్తుందని అన్నారు. బిజేపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రస్తుతం అసంఘటిత రంగం దిక్కుతోచని స్థితిలో పడిందని, చిన్న తరహా పరిశ్రమలు గడ్డు కాలాన్ని ఎదుర్కొంటున్నాయని, ఇప్పటికే ఎన్నో చిన్న తరహా పరిశ్రమలు మూతబడ్డాయని, వీటిని ఆధారం చేసుకుని బతుకుతున్న కుటుంబాలు రోడ్డున పడ్డాయని అన్నారు. రష్యా నుంచి తక్కువ ధరకు పెట్రోల్, డీజిల్ దిగుమతి చేసుకుంటున్న బిజెపి ప్రభుత్వం, దేశంలో పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గించకుండా అధిక ధరలకు అమ్ముతూ ఒకవైపు దేశం ప్రజలను దోచుకుంటూ మరోవైపు ప్రజలను మభ్యపెట్టడానికి దేశీయంగా తయారు చేసిన వస్తువులను మాత్రమే వాడాలని, విక్రయించాలని స్వదేశీ మంత్రాన్ని మోడీ జపిస్తూన్నాడని హేద్దేవా చేశారు. పెట్రోల్ డీజిల్ లను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అనంతరం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ స్థానిక ఎన్నికలకు పార్టీ కార్యకర్తలు శ్రేణులు సిద్ధం కావాలని, ప్రజల పక్షాన సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో అనేక ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం సక్రమంగా స్పందించకపోవడంతో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో దెబ్బతిన్న రహదారులకు మరమ్మతులు చేపట్టాలని, గ్రామాల్లో రోడ్డు లేని ప్రాంతాల్లో సి.సి రోడ్లు నిర్మించాలని, అన్ని మండలాలు, గ్రామాల్లో పార్టీ ఆధ్వర్యంలో యాత్రలు, పాదయాత్రలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు సూచించారు. సమస్యల పరిష్కారానికి జరుగుతున్న కృషిలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, కొండబోయిన నాగేశ్వరరావు, డివిజన్ నాయకులు చింతనిప్పు చలపతిరావు, చెరుకుమల్లి కుటుంబరావు, కొండబోయిన ఉమావతి, తోట నాగేశ్వరరావు, అంబటి శ్రీనివాసరెడ్డి, బాదావత్ శ్రీనివాస్, వజ్జా రామారావు, ఏర్పుల రాములు, దొడ్డపనేని కృష్ణార్జునరావు, బోయినపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# వర్షానికి కూలిన ఇల్లు

- కన్నీటి పర్యంతమైన బాధితులు

-తమన ఆదుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కుని వేడుకుంటున్న బాధితులు

**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**



గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు ఆ కుటుంబానికి కంటిమీద కునుకు లేకుండా చేశాయి. బతుకు భారాన్ని భరించేందుకు రెక్కల ముక్కలు చేసుకుని కట్టుకున్న ఆ చిన్న ఇల్లు కన్నీటి బిందువుల కరిగిపోయి నేల కూలింది.నిత్యం సంతోషంగా ఉండాల్సిన ఆ ఇంట్లో ఇప్పుడు వినిపిస్తున్న గూడు కనిపించింది.మంగళవారం మండల పరిధిలోని నాగులుగొండ గ్రామ ఎస్సీ కాలనీకి చెందిన చాట్ల మరియదాసు,గీత దంపతులు కూలిన ఇల్లును చూసి కన్నీటి పర్యంతం అవుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆ ఇంట్లోనే నివసిస్తూ కూలి పనులు చేస్తూ ఇద్దరు పిల్లల్ని పోషించుకుంటూ కుటుంబాన్ని వెళ్లదీస్తున్నారు.కోతులు ఇంటిని పైకప్పు పాడు చేయడంతో ఇంటికి పాలితిన్ కవర్లతో రక్షణ చేసుకున్నారు. ఏ నిమిషం ఏం జరుగుతుందో భయంతో బ్రతుకుతున్న వారి ఇల్లు గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు కూలిపోయింది. కళ్ళ ముందు కుప్పకూలిన ఆ ఇంటిని చూసి ఆ దంపతుల గుండెల్లో గునపాలు దించినట్లయింది. ఇంకా ఈ బ్రతుకులో ఏం మిగిలింది?. కనీసం పగలు పనిచేసుకొని రాత్రి నిద్రపోయేందుకు ఉన్న ఇల్లు కూడా లేదని ఆ దంపతులు కన్నీటి పర్యంత్రం అవుతున్నారు.వారి దయనీయ పరిస్థితిని చూసి కదిలిన స్థానికులు నిస్సహాయంగా వారిని ఓదార్చారు. అకాల వర్షానికి కుప్పకూలిపోయిన ఆ ఇంట్లో వంట సామాగ్రి,బీరువా,ఫ్రిడ్జ్ కూలరు,టీవీ,ఇతర వస్తువులు నిత్యవసర సరుకులు ధ్వంసం అయ్యాయని స్థానికులు తెలిపారు.విషయం తెలుసుకున్న స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి, నిమ్మల కవిత,గ్రామ పాలనాధికారి కొమ్ముగిరి సంపత్ లు కూలిన ఇంటిని పరిశీలించి బాధితులకు ధైర్యం చెప్పి,ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని తెలియజేశారు. అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు చాట్ల రాజశేఖర్, కోశాధికారి పంది మురళిలు బాధితులను పరామర్శించి 50 కేజీలు బియ్యం అందించారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చొరవ తీసుకొని తమకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరారు.



# వరి పంటల తెగుళ్ల పై రైతులు అప్రమతంగా ఉండాలి

-నాట్కో రీజనల్ మేనేజర్ నరసింహారెడ్డి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





వరి పంటల కు వచ్చే తెగుళ్ల పై రైతులు అప్రమతంగా ఉండాలని నాట్కో రీజనల్ మేనేజర్ నరసింహారెడ్డి సూచించారు.మండలం లోని నాచేపల్లి లో మంగళ వారం నాట్కో హెల్త్ సర్వీస్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ను నిర్వహించారు.వరి లో వచ్చే తెగుళ్ల వాటి నివారణ కు చర్యలు...రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పంట దిగుబడి పెంచటానికి రైతులు తెగుళ్ల నివారణ కు చర్యలు తీసుకోవాలని అన్నారు.గ్లాంజ్ అనే ప్రోడెక్ట్ అద్భుత శిలీంద్రనాశిని ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.పాము పొడ, తేగులు ఆకుమచ్చ తెగులు తో పాటు మంచి గింజ. నాణ్యత పంట,దిగుబడి రావాటానికి దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ఓబులేష్,రవితేజ,ధీరావత్ రాధాకృష్ణమూర్తి తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# ప్రసవాలన్నీ ప్రభుత్వ వైద్యశాలల్లోనే జరగాలి డిప్యూటీ డిఎంహెచ్ఓ.

-డాక్టర్ చందు నాయక్



**తిరుమలాయ పాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



ప్రజలకు ప్రభుత్వ పథకాలు, ప్రోత్సాహకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ప్రసవం ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగేలా చూడాలనిడిప్యూటీ డీఎంహెచ్వో. డాక్టర్ చందు నాయక్ మంగళవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో తిరుమలాయపాలెం మండల స్పెషల్ ఆఫీసర్ రమేష్ బాబు తో కలిసి ఏర్పాటుచేసిన సమావేశంలో . తిరుమలాయపాలెం మండల పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల డాక్టర్లు ఏఎన్ఎంలు, ఆశాలకు అంగన్వాడీల సమన్వయంతో గర్భిణులు ప్రసవాలకు ప్రైవేట్ వైద్యశాలలకు వెళ్ల కుండా ప్రభుత్వ వెద్యశాలలో ఉండే సదుపాయాలు, సవతులు, పథకాల గురించి తెలియజేసి ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. ఎక్కువ శాతం సాధారణ కాన్పులు అయ్యేలా చూడాలన్నారు. ప్రతి నెలా ఆయా వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో తిరుమల పాలెం మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ కృపా శ్రీ చరణ్, డాక్టర్ వైదేహి, డాక్టర్ వసుంధర, డాక్టర్ అవినాష్ మండల పరిధిలోని ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# ఇరు గ్రామాలకు మధ్య ఉన్న వంతెన లేకపోవడం వల్ల రైతు మృతి

**-వంతెన లేకపోవడం కారణంగానే రైతు మృతి**

**-ఇకనైనా వంతెనను నిర్మించి, ప్రజల ప్రాణాలు కాపాడాలి**

**-వంతెన కూలిపోయి సంవత్సరకాలం దాటిన పట్టించుకునే నాధుడే లేడు**

**-పేద ప్రజల ప్రాణాలు పోతున్న కనీసం కనికరం చూపని మంత్రులు**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-** ప్రమాదవశాత్తు కాలుజారి ఆకేరు వాగులోపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన తిరుమలాయపాలెం మండల పరిధిలోని పడమటి తండాలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రావి చెట్టు తండా కు చెందిన పడమటి తండాకు చెందిన గుగులోత్ రాములు(60)అనే కౌలు రైతు, ధర్మారం గ్రామంలోని పొలం పనులు ముగించుకొని తిరిగి ఇంటికోచ్చే క్రమంలో ఆకేరు డ్యాం పై నడుస్తూ.. ప్రమాదవశుత్తు ఆకేరు వాగులో పడి మృతి చెందాడు

పాతర్లపాడు నుండి మహబాద్ కు వెళ్లే మార్గమధ్యంలో రావిచెట్టుతండా ధర్మారం గ్రామాల మధ్యలో ఆకేరు వాగు పై ఉన్న వంతెన గత సంవత్సరం వరదల కారణంగా తెగిపోయింది. దీనివల్ల ఇరు గ్రామాలకు రాకపోవులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రయాణికులకు,రైతులు వ్యవసాయ పనులను నిమిత్తం ఆకేరు వాగులో నుండి నడుస్తూ వ్యవసాయ పనులను చక్కబెట్టుకుంటున్నారు. ఆకేరు పై వంతెన తెగిపోయి సంవత్సర కాలం దాటిన పునర్నిర్మాణానికి నోచుకోలేదు ఇరు గ్రామాల గ్రామాల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, అయినా ప్రభుత్వ పెద్దలకు కానీ స్థానిక నాయకులకు గాని చీమకుట్టునట్టు అయిన ఉండటం లేదు ఈ ఆకేరులో పడి ఈ సంవత్సర కాలంలో ముగ్గురు చనిపోవడం గమనార్హం. సోమవారం మండలంలోని పడమటి తండాకు చెందిన గుగులోత్ రాములు(60)అనే కౌలు రైతు, ధర్మారం గ్రామంలోని పొలం పనులు ముగించుకొని తిరిగి ఇంటికోచ్చే క్రమంలో ఆకేరు డ్యాం పై నడుస్తూ.. ప్రమాదవశుత్తు ఆకేరు వాగులో పడి గల్లంతైన సంగతి విధితమే. అప్పటి నుంచి స్థానికులు 5 డ్యాం వద్ద ఎంత గాలించినప్పటికి రాములు ఆచూకి లభ్యం కాలేదు. దీంతో



మంగళవారం ఎస్సై కూచిపూడి జగదీశ్ ఎన్డీఆర్ఎఫ్ (ఫైర్ టీం) బృందాలను రప్పించి గాలింపు చర్యలు చెప్పటారు.ఫైర్ టీం సీఐ బాలకృష్ణ ఆధ్వర్యంలో.. రెండు టీంలుగా ఏర్పడిన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, సుమారు ఐదు గంటల పాటు శ్రమించి రాములు పడిపోయిన డ్యాం నుంచి, సుమారు 500మీటర్ల దూరంలో, కూలిపోయిన బ్రిడ్జి శిథిలాల కింద రాములు మృతదేహాన్ని గుర్తించి, వెలికి తీశాయి.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, వివరాలు సేకరించి పోస్టుమార్టం నిమిత్తం రాములు మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రైతు రాములు మృతితో పడమటి తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా బతుకమ్మ పండుగ

**-ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు.**








**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ ఆడబిడ్డల ఆచార సంప్రదాయాలను ప్రతిబింబించే ఈ పండుగలో అధ్యాపకులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పూలతో అందంగా అలంకరించిన వివిధ రకాల బతుకమ్మలను తయారు చేసి, మహిళలు పాటలు పాడుతూ నృత్యాలను చేస్తూ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణం ఆనందోత్సాహాలతో మార్మోగింది.కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక, పూలతో అలంకరించిన బతుకమ్మ ఆడబిడ్డల ఆరాధనకు, ఆనందానికి చిహ్నమని, ఈ పండుగ ప్రకృతిని, పూల అందాన్ని స్మరింపజేస్తుందని, విద్యార్థులు ఇలాంటి పండుగలను ఘనంగా జరుపుకోవడం చాలా ఆనందకరమని, సంప్ర దాయాలను కొనసాగించడం ద్వారా మన సంస్కృతిని తరతరాలకు అందించవచ్చని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబిస్తుందని, పూలతో అలంకరించిన బతుకమ్మ ప్రకృతిని గౌరవించే మన సంప్రదాయానికి గుర్తు అని, విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని, సాంప్రదాయ పాటలు, నృత్యాలతో కళాశాల వాతావరణాన్ని ఆనందోత్సాహాలతో నింపారు. ఇలాంటి పండుగలు విద్యార్థుల్లో సమాజం పట్ల అనుబంధాన్ని, సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని, బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించినందుకు అందరికీ అభినందనలు తెలిపారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ కేవలం సాంప్రదాయ వేడుక మాత్రమే కాకుండా, ప్రకృతిని, పూలను గౌరవించే, సాంస్కృతిక పరిరక్షణకు ప్రతీక. విద్యార్థులు ఇలాంటి సంప్రదాయాలలో పాల్గొనడం ద్వారా మన సంస్కృతిని అవగాహన చేసుకుంటారు, గౌరవిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్, అధ్యాపకులు, కల్చరల్ ఇంచార్జ్, స్పోర్ట్స్ ఇన్చార్జ్, మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ప్రమాదాలు జరిగినప్పుడు స్టేషన్ కు సమాచారం ఇవ్వండి..

**-మద్యం సేవించి వాహనాలు నడిపితే సీజ్..**

**-ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ..**





**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-** ప్రధాన రహదారులపై ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ సూచించారు.మంగళవారం తల్లాడలో ఆటో డ్రైవర్లకు ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే సీజ్ చేయటం జరుగుతుందని హెచ్చరించారు.ఆటోలలో కూలీలను అధికంగా ఎక్కించుకొని నడపవద్దని, నిబంధనల మేరకే ప్రయాణికులను ఎక్కించాలని వెల్లడించారు. ఇటీవల ప్రమాదాలు జరిగినప్పుడు సమాచారం ఇవ్వకుండా కొందరు భయపడుతున్నారని, అలా కాకుండా స్టేషన్ కు సమాచారం ఇవ్వచ్చునని సూచించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. జరిగినది వివరిస్తే ఎటువంటి తప్పు లేదని, భయపడవద్దని సూచించారు. ఆటో డ్రైవర్లు తప్పకుండా అన్ని పత్రాలు కలిగి ఉండాలని వెల్లడించారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై వెంకటేష్,పోలీస్ సిబ్బంది,ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# శ్రీ.శ్రీ శ్రీ దుర్గా దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహ దాత అర్వపల్లి నాగేంద్రప్రసాద్ నాగమణి శ్రీ దుర్గ భవాని నవరాత్రి వేడుకలులి




**కూసుమంచి- సూర్య మేజర్ న్యూస్ :** కూసుమంచి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ దుర్గా దుర్గామాత ఉత్సవ గౌడ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న ఉత్సవాలు ఘనంగా ప్రారంభించడం జరిగింది. కూసుమంచి గ్రామంలో విగ్రహ దాత పుణ్య దంపతులు అర్వపల్లి నాగేంద్రప్రసాద్ నాగమణి దంపతులు తొలి రోజు పూజ కార్యక్రమం లో పాల్గొని అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అర్వపల్లి నాగేంద్రప్రసాద్ నాగమణి దంపతులులిలిమాట్లాడుతూ అత్యంత భక్తీ శ్రద్ధ లతో నిర్వహిస్తున్న కార్యక్రమాలు సజావుగా సాగాలని,ఆ అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా మీ అందరికీ ఉండాలని అమ్మవారిని వేడుకుంటున్నా అని అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత పుణ్య దంపతులు నాగేంద్రప్రసాద్ నాగమణి, మంద నాగులు మంద రాంబాబు మంద నాగేశ్వరరావు మంద చంద్రశేఖర్ మంద ప్రసాదు అర్వపల్లి సాయి అర్వపల్లి ఉదయ్ మంద గని నరేష్ మల్లేష్ ఉపేందర్ మంద పెద్ద వెంకన్న, మంద చిన్న వెంకన్న తాళ్ల పల్లి ఉపేందర్ మధు మోహన్ రావు జానకి రామ్ సుమన్ నగేష్ వీరస్వామి గౌడ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.